తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 273 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 14 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# కోచింగ్ సెంటర్ల ఆగడాలకు కేంద్రం చెక్

100% గ్యారెంటీ అంటూ ప్రకటనలు చేస్తే "కోచింగ్ సెంటర్లపై" కేసులే

కోచింగ్ సెంటర్ల ఆగడాల అడ్డుకట్టకు మార్గదర్శకాలు సీసీపీఏ కసరత్తు

దేశంలో రోజు రోజుకు నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల పై ఆశతో.. కలతో.. ఆశయంతో ఉండే నిరుద్యోగులకు దేశ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన.. పుట్టుకొస్తున్న కోచింగ్ సెంటర్లు అక్రమ.. అసత్య ప్రకటనలతో మభ్య పెట్టి సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. అంతే కాకుండా ఇతర విద్యా సంబంధిత కోచింగ్ కేంద్రాల్లో కూడా ఇదే తంతు నడుస్తుంది. ఇక ఇప్పుడు ఈ కేంద్రాల ఆగడాలకు కేంద్రం సిద్ధమైనది. కోచింగ్ సెంటర్ల మితిమీరిన ప్రకటనలు, అసత్య ప్రచారాలు ఇతర మార్గదర్శకాలతో ఓ పరిరక్షణ, పర్యవేక్షణ కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది.

2లో..

## ఆటో కార్మికులను రోడ్డున పడేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం



2లో..

## రాజ్‌భవన్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

దేశ, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి, భోగి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



2లో..

## పబ్లిక్ సర్వీస్ కమీషన్లో ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల

అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం




2లో..

## 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టుకు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం

వెల్లడించిన నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



2లో..

# కొమురం భీమ్ స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాలి

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ కంపెనీలు

ఆసిఫాబాద్, కొత్తగూడెం జెడ్పీ ఛైర్మన్ల ఎన్నికలు జరుపాలి

డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్




చింతలమానేపల్లి, జనవరి 13 (తీన్మార్ న్యూస్): జల్ జంగిల్ జమీన్ హమారా అంటూ తుపాకీ చేతపట్టి నిజాం సైన్యంతో పోరాటం చేసి అశువులు బాసిన ఆదివాసీ యోధుడు కొమురం భీమ్ స్ఫూర్తితో రాజ్యాధికారాన్ని సాధించాకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. చింతలమానేపల్లి మండలం అంబగట్టులో ఆదివాసీ సంఘాలతో కలిసి పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని శనివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు నివసించే ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదాని, అంబానీలు అక్రమంగా మైనింగ్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. కానీ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు స్థిరనివాసం కూడా లేని దుస్థితిలో

మిగతా 2 లో



## తెలంగాణ దళం, తెలంగాణ బలం మేమే : కేటీఆర్

గ్యారెంటీలను అమలు చేయకపోతే ఉద్యమమే

తప్పుడు కేసులు పెడితే సహించేదే లేదు

.. వివరాలు 2లో

## బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చాలంటూ కేటీఆర్‌ను కోరిన కడియం




2లో..

## పండుగను సొమ్ము చేసుకుంటున్న ట్రావెల్స్‌పై 117 కేసులు నమోదు

బస్సుల్లో ఫైర్ సేఫ్టీ అమలులో నిర్లక్ష్యం

నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 15 బస్సులను గుర్తించిన ఆర్టీఏ



2లో..

# కోచింగ్ సెంటర్ల ఆగడాలకు కేంద్రం చెక్



హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): మోసపూరిత ప్రకటనలతో విద్యార్థులను చేర్చుకునే కోచింగ్ కేంద్రాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం సిద్ధమైంది. తప్పుడు ప్రకటనలతో మోసం చేస్తూ.. బ్రాండింగ్ చేసుకోవడం లాంటి అక్రమ పనులకు పాల్పడే ఆయా కోచింగ్ సెంటర్లపై కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీ కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందిస్తున్నది. ఈ నియమించిన కమిటీ ఈ నెల 8న తొలిసారి సమావేశమై ముసాయిదా మార్గదర్శకాలపై సమగ్రంగా చర్చించింది. వినియోగదారుల వ్యవహారాలశాఖ కార్యదర్శి రోహిత్ కుమార్‌సింగ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్, కేంద్ర విద్యాశాఖ, నేషనల్ లా యూనివర్సిటీ, ఫిట్జి, ఖాన్ గ్లోబల్ స్టడీస్, లాల్ బహద్దూర్‌శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. వందశాతం గ్యారెంటీ వంటి ప్రకటనలకు ఇక ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందేనని, లేదంటే అలాంటి ప్రకటనలు ఇచ్చే కోచింగ్ సెంటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇటీవల ఇలాంటి ప్రకటనలు ఇచ్చిన 31 కోచింగ్ ఇనిస్టిట్యూట్లపై సీసీపీఏ సుమోటోగా కేసులు నమోదు చేసింది. మరో 9 సంస్థలకు జరిమానా విధించింది.

**కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీ మార్గదర్శకాలు**

వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం తప్పుదోవ పట్టించే ప్రకటనలు జారీచేయరాదు.
ఆన్‌లైన్, ఫిజికల్ కోచింగ్‌నిచ్చే అన్ని సంస్థలు వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి వస్తాయి.
తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషలన్న తేడాల్లేకుండా అన్ని రకాల ప్రకటనలను సీసీపీఏ పరిశీలించి నియంత్రిస్తుంది.
కోచింగ్ కేంద్రాలు ర్యాంకు సాధించిన అభ్యర్థి ఫొటోతో పాటు, మొత్తం సమాచారాన్ని పేర్కొనాలి.
ర్యాంకు, కోర్సుపేరు, కోర్సు వ్యవధి, ఉచిత శిక్షణా? ఫీజులు వసూలు చేశారా? వంటి వివరాలను సైతంవెల్లడించాలి.
వందశాతం గ్యారెంటీ అని ప్రకటించకూడదు.
ప్రిలిమ్స్ అయినా, మెయిన్స్ అయినా ఈ నిబంధన వర్తిస్తుంది.
ప్రకటనలోని కంటెంట్ అంతా ఒకే సైజులో ఉండాలి.

**ఇప్పటికే ఇంటర్‌లో అమలులో ఉన్న పర్యవేక్షణ కమిటీ**

తెలంగాణలో తప్పుడు ప్రకటనలిచ్చే కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలకు ముకుతాడువేసేందుకు ఇంటర్‌బోర్డు గత సంవత్సరం పటిష్ట చర్యలు చేపట్టింది. కాలేజీలిచ్చే అడ్వర్టయిజ్‌మెంట్ల పరిశీలనకు ప్రత్యేకంగా పర్యవేక్షణ కమిటీని నియమించింది. జేఈఈ, నీట్ వంటి పరీక్షల్లో ర్యాంక్ సాధించిన ఒకే విద్యార్థి తమ వాడంటూ రెండు, మూడు విద్యాసంస్థలు ప్రకటనలిచ్చుకుంటున్నాయి. క్యాటగిరీ ర్యాంకులను ఓపెన్ ర్యాంకులుగా ప్రచారం చేసుకుంటున్నాయి. దీనిపై ఫిర్యాదులందడంతో ఈ విభాగాన్ని ఏర్పాటు చేసి, పటిష్ట నిబంధనలు పొందుపరిచారు. కాలేజీలు పత్రికలకు ప్రకటనలు ఇవ్వాలనుకుంటే ఇంటర్‌బోర్డు నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రచురించడానికి ముందే ఆయా ప్రకటనలను కాలేజీలు బోర్డుకు సమర్పించాలి. కమిటీ అందులోని కంటెంట్‌ను పరిశీలించిన తర్వాతే ప్రచురణకు ముందస్తు అనుమతినిస్తుంది.

## తెలంగాణ దళం, తెలంగాణ బలం మేమే : కేటీఆర్

తెలంగాణ బ్యూరో, జనవరి 13 (తీన్మార్ న్యూస్): గ్యారెంటీలను అమలు చేయకపోతే గ్యారెంటీగా ఇక ఉద్యమమే. తప్పుడు కేసులు పెడితే సహించేదే లేదు. సమీక్షాపర్వంతో కారు సైరన్ మోగింది. మళ్లీ ఉద్యమ విశ్వరూపం చూపిస్తామంటోంది బీఆర్ఎస్. తెలంగాణలో మళ్లీ పోల్ దంగల్ కాక మొదలైంది. తెలంగాణ దళం, తెలంగాణ బలం మేమేనంటూ బీఆర్ఎస్ తన యాక్టివిటీని పెంచింది. ఓవైపు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఓటములపై విశ్లేషణ.. మరోవైపు ఎమ్మెల్సీ లోక్‌సభ ఎన్నికలపై ఫుల్‌గా ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్ హైకమాండ్. ఇప్పటికే ఆరు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి సమీక్ష పూర్తయింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఒక స్మాల్ బ్రేక్ ఇచ్చింది. కాస్త గ్యాప్ తీసుకుని పొలిటికల్ యాక్టివిటీని టాప్‌గేర్‌లో తీసుకెళ్లడానికి సిద్ధమవుతోంది బీఆర్ఎస్. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశాల్లో క్యాడర్‌కు ధైర్యాన్నివ్వడంతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని దిశా నిర్దేశం చేశారు. ఇక గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన మరోసారి బీఆర్ఎస్ ఉద్యమ విశ్వరూపాన్ని చూపిస్తామని స్పష్టం చేశారు గులాబీ నేతలు. కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీకి అసలు మొదలవుతుందని హెచ్చరించారు కేటీఆర్. ఫిబ్రవరి నుంచే స్టార్ట్ అవుతుందని హింట్ ఇచ్చారాయన. ఎన్నికల్లో ఎదురుదెబ్బలు, గెలుపులు సహజమనీ, ఓడిపోయామని నిరాశ చెందాల్సిన అవసరం లేదని తమ కేడర్‌కు భరోసా ఇచ్చారు. హామీలు అమలు చేసేవరకు పోరాటం చేస్తామని కేటీఆర్ వివరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు కేటీఆర్. కేసులకు భయపడేది లేదన్నారు. తప్పుడు కేసులను కలిసికట్టుగా తిప్పికొడుతామన్నారు. బీఆర్ఎస్ ఎప్పటికీ బీజేపీకి బీ టీం కాదన్నారు కేటీఆర్. బీజేపీతో గతంలో పొత్తు లేదని భవిష్యత్తులోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీమ్ అయితే కవితపై కేసు పెట్టేవారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని చూశాయన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కవిత అరెస్టు కాకపోవడానికి కారణం సుప్రీంకోర్టు జోక్యం తప్ప బీజేపీతో సంబంధాలు కారణం కాదన్నారు కేటీఆర్. ఓటమితో కుంగిపోయే ప్రసక్తే లేదు. రెట్టింపు ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. ఓడినంత మాత్రాన ప్రజలను వదిలేయమన్నారు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడుతాం హామీల అమల కోసం అసెంబ్లీలో పోరాడతామన్నారు.

## పండుగను సోమ్ము చేసుకుంటున్న ట్రావెల్స్ పై 117 కేసులు నమోదు

తెలంగాణ బ్యూరో, జనవరి 13 (తీన్మార్ న్యూస్): సంక్రాంతి పండుగను ప్రైవేట్ ట్రావెల్స్ సోమ్ము చేసుకుంటున్నాయి. సరైనా నిబంధనలు పాటించని ప్రైవేట్ బస్సులపై ఉన్నతాధికారుల చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలను పాటించకుండా రోడ్లపై తిరుగుతున్న 15 బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సులో కనీసం ఫైర్ సేఫ్టీని కూడా యాజమాన్యాలు పాటించడం లేదని రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. మరోవైపు పండుగకు ఇంటికి ఎలాగైనా వెళ్లాలన్న ప్రయాణికుల అవసరాలను క్యాష్ చేసుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి ప్రైవేట్ బస్సు సంస్థలు ప్రయాణికులు నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. బస్సు ఫిటినెస్ సరిగా లేకపోతే తప్ప టికెట్ రేట్లపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపణలు చేస్తున్నారు. పండుగకు ఆర్టీసీ బస్సులో ధరలు నిర్ణీతంగా ఉన్నాయి. ధరలు వివరాలు కూడా ఆర్టీసీ అధికారులు ముందే డిస్ ప్లే చేస్తున్నారు. అయితే ఇటువంటి నిబంధనలు మాత్రం ప్రైవేట్ ట్రావెల్స్ పాటించడంలేదు. సంక్రాంతి పండుగ వల్ల మూడు నెలలు క్రిందే రైలు టికెట్‌లు వెయిటింగ్ లిస్ట్‌కు చేరుకున్నాయి. దీంతో సొంతూళ్లకు వెళ్లాలనుకునేవారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవెట్ ట్రావెల్స్ టికెట్ ధరలను పెంచి ప్రయాణికుల నుంచి డబ్బును దోచుకుంటున్నాయి. సాధారంగా ట్రైన్ ల్లో థర్డ్ ఏసీ ధర రూ.1200 ఉంటే స్లీపర్ బస్సులో రూ.3500-4000 వసూలు చేస్తున్నారు. నాన్ ఏసీ బస్సులో రూ.2500-3000 మధ్య టికెట్ రేట్‌లు ఉన్నాయి. కుటుంబంలో నలుగురు ఉంటే రానుపోను మొత్తం రూ.20వేల రూపాయలుపైగా ఖర్చు అవుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్ లైన్ ద్వారా టిక్కెట్ బుక్ చేసుకునే వెసులుబాటు యాప్‌లలో యథేచ్ఛగా నడుస్తోంది. డబ్బుకు తగ్గటుగానే ప్రయాణ సౌకర్యాలు కల్పించకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యజమాన్యాలు ప్రయాణికులను మోసం చేస్తున్నాయి. ప్రయాణికుల మీద దురుసు ప్రవర్తనతో ఎన్నో ఫిర్యాదులు గతంలో నమోదు అయ్యాయి. రెండు రోజులుగా ఆర్టీఏ సిబ్బంది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనేక లోపాలను గుర్తించారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న బస్సులపై కేసులు నమోదు చేసారు. మొత్తం 117 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పన్నులు, ఇతర బకాయిలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల రూపాయలను వసూలు చేసినట్లు ఆర్టీఏ అధికారులు వెల్లడించారు.

## కొమురం భీమ్ స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాలి

మొదటి పేజీ తరువాయి

బతుకుతున్నారని ఆవేదన చెందారు.తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పోడు పట్టాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కొమురం భీమ్ పోరాడి సాధించిన హక్కులను, చట్టాలను ఆధిపత్య పాలకులు తుంగలో తొక్కి అన్యాయం చేస్తున్నారని, పేసా చట్టం, 1/70, జీఓ నంబర్ 3 లాంటి హక్కులను, చట్టాలను ఆదివాసీలకు చెందకుండా పాలకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఆదివాసీ గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు బీఎస్పీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగాలు కల్పించే జీవో 3ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు జరిగే అన్యాయాలపై ఆధిపత్య పాలకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు



రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు. పులిని చంపారనే అనుమానంతో పశువుల కాపరులైన ఆదివాసీలను నిర్బంధించి ఫారెస్ట్ అధికారులు చిత్రహింసలకు గురిచేసే జైలు పాలుచేశారని అన్నారు. పసి పిల్లలను కూడా పోలీసులు నిర్బంధించడం విచారకరమన్నారు.

**ఆసిఫాబాద్,కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ల ఎన్నికలు జరుపాలి**

ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్లుగా ఎస్టీలను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం తక్షణమే ఎన్నికలు జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం ఏజెన్సీ ఏరియాలో ఎస్టీలకు రిజర్వ్ చేయబడ్డజిల్లా పరిషత్ చైర్మన్ల స్థానాల్లో జెనరల్ కేటగిరీకి చెందిన జెడ్పీ వైస్ చైర్మన్ లను తాత్కాలిక చైర్మన్లుగా ప్రభుత్వం నియమించడం ఎస్టీ రాజకీయ హక్కులను కలరాయడమే అన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తే ఎంతటి పోరాటానికైనా బీఎస్పీ సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, నాయకులు సోయం చిన్నన్న, సిడేం జ్యోతి, జాడి శ్యామ్ రావు, రాజ్ కుమార్, దుర్గం వెంకటేష్, లాంచు, నాగపూరే బండు, నీలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను రోడ్డున పడేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): ఆటో కార్మికులను రోడ్డున పడేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్ల ఆటల పోటీలను హరీష్ రావు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోకార్మికులను రోడ్డున పడేసిందని మండిపడ్డారు. ఆటో డ్రైవర్ల కోసం ఆలోచన చేసి నెలకు 15వేల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే కానీ మారుమూల గ్రామాలకు మరిన్ని బస్ సౌకర్యాలు పెంచాలన్నారు. ప్రభుత్వం మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోవద్దని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోకార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నారని అన్నారు. కొద్దిరోజులుగా ఆటోకార్మికులు నిసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆటోకార్మికులను పట్టించుకుని వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. వారి నెలకు 15వేల జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆటోకార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఎదుర్కొన వలసని పరిస్థితి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆటోవాలను, వారి కుటుంబాలను కూడా గుర్తించాలని అన్నారు. సంక్రాంతి పండుగ అయిన ఆటోవాలన జీవితంలో పండుగ వాతావరణం కనుమరుగైందని అన్నారు. ఆటో కార్మికులు నాతో చెప్పుకుంటున్న బాధలు వర్ణనాతీతం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వారి బాధలు గట్టెక్కుతాయని అనుకున్నారు కానీ వచ్చిన వారం రోజులకే ఇలా రోడ్డున పడతామని అనుకోలేదని అన్నారు. ఆటోవాల బాధలను గుర్తించి ప్రభుత్వం వారికి సహాయం చేయాలని కోరారు.

## రాజ్‌భవన్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

తెలంగాణ బ్యూరో, జనవరి 13 (తీన్మార్ న్యూస్): రాజ్‌భవన్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం గవర్నర్ తమిళిసై పొగల్ భోగి వేడుకల సందర్భంగా పాయసం వండారు. ఆమె కట్టెల పొయ్యి మీద కుండలో పాయసం వండారు. దేశ, తెలుగు ప్రజలకు ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడిపై ఓ పాటను విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రధాని మోదీని కలిసేందుకు ఆమె ఢిల్లీ వెళ్లనున్నారు. తెలంగాణ రాజ్‌భవన్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి, భోగి శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ తనకు వ్యక్తిగతంగా ప్రత్యేకమని అన్నారు. ఎందుకంటే చిరకాల స్వప్నమైన రామమందిర నిర్మాణం పూర్తవుతుందన్నారు. శ్రీరాముడిపై ఓ పాటను హిందీతో పాటు తెలుగులోనూ విడుదల చేయనున్నట్టు గవర్నర్ తెలిపారు. ఈ ఏడాది కూడా సుభిక్షంగా ఉండాలని, అందరూ సంతోషంగా ఉండాలని గవర్నర్ తమిళిసై ఆకాంక్షించారు. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అని చెప్పారు. కాగా, శుక్రవారం పుదుచ్చేరి రాజ్‌నివాస్‌లో జరిగిన పొంగల్ వేడుకల్లో గవర్నర్ తమిళిసై కూడా పాల్గొన్నారు. గవర్నర్ తమిళిసై ఇవాళ సాయంత్రం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు. అగ్రనేతలతో సమావేశాలకు సంబంధించిన అపాయింట్‌మెంట్లు ఇప్పటికే ఖరారయ్యాయి.

## పబ్లిక్ సర్వీస్ కమీషన్లో ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో ఖాళీగా ఉన్న చైర్మన్, సభ్యుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండే నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అర్హులైన వారి నుండి దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానించింది. ఇందుకు గాను దరఖాస్తుల నమూనా పత్రాలను www.telangana.gov.in వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించింది. అందులో టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యుల పదవులకు కావాల్సిన అర్హతలు, ఇతర వివరాలు ప్రభుత్వ వెబ్-సైట్ లో ఉంచింది. అర్హులైన వారు ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నిర్ణీత దరఖాస్తులను ఆన్-లైన్, ఈ-మెయిల్ secy-ser-gad@telangana.gov.in ద్వారా అప్లై చేసుకోవాలని తెలిపారు. ఇదిలాఉంటే.. ఇటీవలి వరకు టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా ఉన్న జనార్ధన్ రెడ్డి, సభ్యులు ఆర్.సత్యనారాయణ, కారం రవీందర్ రెడ్డి, బండి లింగారెడ్డి రాజీనామా చేశారు. ఈ రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రెండు రోజుల క్రితం ఆమోదించారు. ఈ నేపథ్యంలో తాజాగా కొత్త కమిటీ కోసం నోటిఫికేషన్ విడుదలైంది. టీఎస్పీఎస్సీలో చైర్మన్ తో పాటు 10 మంది సభ్యులుంటారు. కానీ గత ప్రభుత్వం చైర్మను, ఆరుగురు సభ్యులను మాత్రమే నియమించింది.

## 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టుకు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టును నిర్మించేందుకు సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేసేలా చూడాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో గణనీయమైన నష్టం వాటిల్లిందని ఉత్తమ్ తెలిపారు. పర్యవసానంగా, ప్రస్తుత ప్రభుత్వం నీటిపారుదల కింద కొత్త ఆయకట్టును పెంచడంపై దృష్టి సారించి, సరైన వ్యయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కొత్త ఆయకట్టును త్వరితగతిన ఉత్పత్తి చేయగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన చెప్పారు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో డిసెంబర్ 2024 నాటికి 4.5 నుండి 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టులను సృష్టించడమే మా లక్ష్యం అని ఆయన చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిన ఘటనపై విజిలెన్స్ విచారణ ప్రారంభించిన విషయాన్ని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రస్తావిస్తూ అందుకు బాధ్యులు జవాబుదారీగా ఉంటారని హామీ ఇచ్చారు. నీటి హక్కుల సమస్యను ప్రస్తావిస్తూ తెలంగాణ నీటి హక్కులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను తెలియజెప్పారు. వేసవిలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని నీటి ట్యాంకులను నిర్వీర్యం చేయాలన్న ప్రభుత్వ ప్రణాళికను కూడా ఆయన ప్రకటించారు. ప్రస్తుత నీటి కొరత దృష్ట్యా, రాబోయే తాగునీటి అవసరాలను తీర్చడానికి 10 టీఎంసీల కృష్ణా నీటిని కోరేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కర్ణాటకలో పర్యటించనుందని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ను టీఆర్ఎస్‌గా మార్చాలంటూ కేటీఆర్ ను కోరిన కడియం

తెలంగాణ బ్యూరో, జనవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆవిర్భవించిన పార్టీ టీఆర్ఎస్. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) బీఆర్ఎస్-భారత్ రాష్ట్ర సమితి జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని భావించి తెలంగాణ అస్తిత్వాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారనుందా.. బీఆర్ఎస్ పేరుతో ఎన్నికలకు వెళ్లిన పార్టీ మళ్లీ పాత పేరుకే వెళ్లి ప్రజలకు మరింత చేరువ కానుందా.. పార్టీ సీనియర్ నేత కడియం శ్రీహరి వ్యాఖ్యలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదుట మాజీ మంత్రి కడియం శ్రీహరి ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్‌ను తమ పార్టీగా భావించారని, అయితే ఆ పార్టీ పేరు నుంచి తెలంగాణను తొలగించడం ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని కడియం శ్రీహరి అన్నారు. టీఆర్ఎస్‌తో ప్రజలకు అనుబంధాలు ఉండేవన్నారు. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత ఆ సెంటిమెంట్, అనుబంధం పోయింది. కాబట్టి ప్రజలు, నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్‌లోకి మార్చే విషయంపై పునరాలోచించాలని కేటీఆర్‌ను కడియం శ్రీహరి కోరారు. పార్టీ పేరుతో తెలంగాణను తొలగించడం వల్ల గత ఎన్నికల్లో నష్టం వాటిల్లిందని కార్యకర్తలు భావిస్తున్నారని, దీనివల్ల కనీసం 1-2 శాతం ఓట్లు గల్లంతు అయ్యాయని కడియం శ్రీహరి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌లోకి మార్చాలని పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా మెజారిటీ ప్రజలు భావిస్తున్నారని కడియం శ్రీహరి అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వికసిత్ భారత్ ఎక్కడ?

'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' పేరుతో ప్రధాని నరేంద్ర మోడీజీ ప్రభుత్వం తన పదేళ్ళ పాలనా కాలంలో సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని దేశ మొత్తం తిరిగి వివరించే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర మంత్రులు ఈ దిశగా ప్రయత్నాలను ప్రారంభించారు. దేశ జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి) 7శాతం వృద్ధి రేటుతో ప్రగతి పథంలో దూసుకుపోతున్నదని అంటున్నారు. అంతేకాక 2047 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 3వ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావాన్ని ప్రధాని మోడీజీ ఇటీవల వ్యక్తం చేశారు కూడా. ఇది సంతోషించదగిన విషయం. అయితే ఈ ప్రకటనను కేవలం ఊహలు అభిలాషలపరంగా కాకుండా వాస్తవిక గణాంకాల ఆధారంగా పరిశీలించడం అవసరం. సాధారణంగా జిడిపి వృద్ధిరేటు ఏమేరకు పెరిగిందో చూడాలంటే అంతకు ముందు సంవత్సరంతో పోల్చి ప్రస్తుత జిడిపి ఎంత పెరిగిందో ప్రకటిస్తారు. కానీ మన ప్రభుత్వం 2021లో కోవిడ్ సందర్భంగా దేశ జిడిపి మైనస్ 5.8% మాత్రమే నమోదైంది. దీనితో పోల్చి 2022- 2023లలో జిడిపి వృద్ధిరేటు 7 శాతానికి పైగా వృద్ధి చేరిందనట్లుగా ప్రభుత్వం లెక్కలు కట్టింది. కానీ వాస్తవాలు పరిశీలిస్తే 2004- 14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జిడిపి వృద్ధిరేటు సగటున 8.1 శాతంగా ఉండింది. అదే పదేళ్ళ కాలంలో జిడిపి ప్రభుత్వలో అది కేవలం 5.4% మాత్రమే వుంది. ఒకవేళ బిజెపి ప్రభుత్వం చెబుతున్నట్లు జిడిపి ప్రగతి పథంలో ఉన్నట్లయితే ఆ అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజల నిత్యజీవన విధానంలో ప్రతిబింబించాలి కదా! మరి వాస్తవంగా అలా వుందా? నిష్పాక్షికంగా పరిశీలన చేద్దాం. ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదలచేసిన తాజా నివేదిక ప్రకారం ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని వెల్లడించింది. అలాగే 'ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్' సంస్థ కూడా తన నివేదికలో గత దశాబ్ద కాలంలో దేశంలోని సంపన్నుల ఆదాయం పది రెట్లు పెరిగిందని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం వారి వార్షిక ఆదాయం నేటి భారత దేశ బడ్జెట్ కంటే అధికమని కూడా తెలిపింది. కేవలం దేశ జనాభాలో ఒక్క శాతంగా ఉండే సంపన్న వర్గాలకే మొత్తం ఆదాయంలో సుమారు 73% పోతుందనీ, ఇక 67 కోట్ల మంది సామాన్య ప్రజల ఆదాయం మాత్రం కేవలం ఒక్క శాతమే పెరిగింది అని పేర్కొంది. మరి దీన్ని ప్రగతి పథం అంటారా? బిజెపి ఆర్థిక నిపుణులు నిజాలు వెల్లడించాలి. దేశంలో అనునిత్యం విద్య, వైద్య, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఖర్చుల భారమై కుటుంబాలు రుణ భారంతో వొరిగి పోయాయి. వడ్డీలు చెల్లించలేక వున్న కొద్దిపాటి ఆస్తులు కూడా అమ్ముకుంటున్నారు. దేశంలో ప్రతి ఏటా 6.3 కోట్ల మంది దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ స్పష్టంగా పేర్కొంది. బిజెపి ప్రభుత్వం చెబుతున్నట్లు జిడిపి వృద్ధిరేటు బాగా వుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి కదా! నిజానికి అలా పెరుగుతున్నాయా? ప్రధాని మోడీ ప్రభుత్వ హామీ ప్రకారం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ పాటికే ఈ పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి. మరి ఇచ్చారా? లెక్కలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగిత రేటు 10% పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నిజానికి కొత్త కొలువులు రాక పోగా వున్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి. ఇప్పటికే దేశ జనాభా కుల, మత, ప్రాంత, లింగ వివక్షలతో కునారిల్లుతున్నది. దానికి తోడు ఈ ఆర్థిక అసమానతలు కూడా చేరడంతో భారత భవిష్యత్తు ఆందోళనకరంగా వుందని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రముఖ ప్రొఫెసర్ హిమాన్షు (జెఎన్‌యు)ఇదే విషయాన్ని బలపరచారు. పోనీ ప్రజల జీవనప్రమాణాలు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదీలేదు. పేదరికం పెద్ద ఎత్తున పెరుగుతోందని అంతర్జాతీయ సూచీలు వెల్లడిస్తున్నాయి. మోడీ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. 74.1 శాతం దేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్య సమితికి చెందిన 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్' తన నివేదికలో తెలిపింది. జిడిపి వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతుల జీవన స్థితిగతులు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదీ లేదు. ప్రభుత్వ సంస్థల్లో కెల్లా అతి పెద్దదైన రైల్వేలతో సహా ఉద్యోగ నియామకాలను కేంద్ర ప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రత లేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజున కార్మికులు పని చేయవలసి వస్తోంది. కొత్తగా వస్తున్న కొద్ది పాటి ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాల నుండే వస్తుంది. వీరికి నెలకు పదిహేను వేలకు మించి ఆదాయం లేదు. మహిళాభివృద్ధి, బేటీ పడావో అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ మోడీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ వంటి రంగాల్లో పని చేస్తున్న సుమారు కోటి మందికి పైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు, వేతనాలు కూడా అత్యంత తక్కువ. అవి కూడా సకాలంలో విడుదల కావు. పేదలకు పోషకాహారం, మహిళా, శిశు సంరక్షణ వంటి ముఖ్యమైన అనేక సేవలందిస్తున్న ఈ స్కీం వర్కర్ల సమస్యలు చెప్పనలవికావు. చివరకు ఆర్ఎస్ఎస్ కు అనుబంధంగా వున్న భారతీయ మజ్దూర్ సంఘ్ కూడా వీరి సమస్యల పరిష్కారానికై ఆందోళన చేయవలసి వచ్చింది. ఎన్‌డిఎ మొదటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల పొదుపు సొమ్మును కొద్ది మంది కార్పొరేట్లు దోచుకుపోయేలా తయారైంది. దీనిని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అనేక రాష్ట్రాల్లో ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాడుతున్నారు. ఇది చాలదన్నట్లు కార్మికులకు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కొంతైనా మేలు చేసే 27 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసింది.వాటి స్థానంలో సంఘం పెట్టుకోవడం, సమ్మెచేసే మౌలిక రాజ్యాంగ హక్కులను సైతం హరించే విధంగా కార్మిక వ్యతిరేక నిబంధలతో నాలుగు లేబర్ కోడ్‌లను మోడీ ప్రభుత్వం తయారు చేసింది. మరో పక్క వ్యవసాయ రంగంలో పూర్తి రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. కార్పొరేట్ సేద్యాన్ని ప్రోత్సహించేలా నల్లచట్టాలను చేసింది. రైతులు ఎండలో, వానలో, చలిలో, కోవిడ్ విజృంభణ కాలంలో ఏడాదికి పైగా పెద్ద ఎత్తున వీధుల్లో పోరాటం చేసినందున వాటిని వెనక్కు తీసుకుంటున్నట్లు మోడీ పార్లమెంటులో ప్రకటించారు. క్షమాపణలు కూడా చెప్పారు. కానీ ఆచరణలో అవే కార్పొరేట్ అనుకూల విధానాలనే కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది.

# కబడ్డీ క్రీడాకారులకు జెర్సీని స్పాన్సర్

## సొంత డబ్బులతో చేసిన గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్



మంచాల, జనవరి 13(తీన్మార్ న్యూస్): బండలేమూర్ గ్రామానికి చెందిన కబడి ఆటగాళ్లకు సర్పంచ్ మంగ శ్రీనివాస్ జెర్సీలను స్పాన్సర్ చేసారు. శనివారం రోజు ఆంబోత్ తండా కబడ్డీ టోర్నమెంట్ కు వెళుతున్న తన గ్రామ కబడి జట్టుకు ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ ఆ టోర్నమెంట్ లో మంచిగా ఆడాలని విజయం సాధించి బండలేమూర్ గ్రామానికి మంచి పేరు తేవాలని మంగ శ్రీనివాస్ కోరారు. గ్రామంలో యువకులకు ఎప్పుడు అండగా నిలుస్తూ వాళ్లకు ప్రోత్సహిస్తూ వెన్నంటూ ఉంటూ క్రీడారంగంలోనైనా, విద్యారంగంలోనైనా యువకులకు నిరంతరం తన వంతుగా సహాయం చేస్తున్న గ్రామ సర్పంచ్ కి క్రీడాకారుల తరఫున యువకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా వారికి వారి కుటుంబానికి శుభం కలగాలని మనస్ఫూర్తిగా దేవుడు కోరుకుంటున్నాము అని గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, వార్డు నెంబర్ జనార్ధన్, కాంగ్రెస్ యువ నాయకుడు సంజయ్, కాంగ్రెస్ యువ నాయకుడు సభావత్ చందు, కాంగ్రెస్ నాయకులు రామావత్ రమేష్, బాలాజీ, సభావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు హాజరైన ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి





మంచాల, జనవరి 13(తీన్మార్ న్యూస్): సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆద్వర్యం లో మంచాల మండల్ లోని వివిధ గ్రామాలలో క్రీడా పోటీలకు ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగపూర్ లో వాలి బాల్ పోటీలు, చిదేడులో క్రికెట్, వాలీ బాల్, అంబోత్ తండాలో కబ్బడి పోటిలని అగపల్లి లో క్రికెట్ పోటీలను కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్రీడలు దేహాదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి దొహదపడ తాయని, క్రీడలు ఆడటం వల్ల స్నేహ భావం పెరిగి యువత చైతన్యవంతంగా ఉంటుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి ఆరుట్ల సర్పంచ్ తో పాటు చిదేడు సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, మంచాల ఎస్ఐ రవి నాయక్, నాయకులు మోతిరం నాయక్, కరింగు జంగయ్య గౌడ్, రామచంద్ర రావు, హరిలాల్ నాయక్, టేకుల కమలాకర్ రెడ్డి, బల్కోటి ఏర్పుల రాజు, సంజీవ కోటి నాయక్, ప్రభు, గోవర్దన్ రెడ్డి, గుడ్డి మల్లచంద్రయ్య ముదిరాజ్, చిమర్ల జంగయ్య, శెక్రు, శ్రీను, ఇబ్రహీంపట్నం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేదిరే సికిందర్ రెడ్డి, మంచాల మండల జనరల్ సెక్రటరీ రావుల నాగరాజ్, వివిధ గ్రామల పెద్దలు, యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ఘనంగా ప్రారంభమైన

## గ్రామస్థాయి సంక్రాంతి క్రీడోత్సవాలు



యాచారం, జనవరి 13(తీన్మార్ న్యూస్): ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి గ్రామస్థాయి క్రీడోత్సవాలు శనివారం రోజు ఘనంగా ప్రారంబమయ్యాయి. డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు సామూహిక ఐక్యతకు, సమాజ అభివృద్ధికి దోహదపడతాయి అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమని, మీరందరూ బాగా ఆడి బహుమతులు గెలుచుకోవాలని అన్నారు. క్రీడల విజయవంతం కోసం దాతలకు, ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జగన్, జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, గ్రామ నాయకులు పెద్దపురం నరసింహ, పగడాల కృష్ణ, తలారి సత్యనారాయణ, మహేష్, ఆర్గనైజేషన్ సభ్యులు యాదగిరి, పరమేష్, సైదుల్, శ్రీకాంత్ లింగం, గణేష్, క్రికెట్ కెప్టెన్సు శ్రీకాంత్, సుధాకర్, క్రీడాకారులు, క్రీడ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబా ఇన్నా క్రిస్టల్ టౌన్షిప్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## – పండుగ శుభాకాంక్షలు తెలిపిన బాబా ఇన్నా చైర్మన్ మాజీద్ బాబా






భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 13(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని బాబా ఇన్నా క్రిస్టల్ టౌన్షిప్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా టౌన్షిప్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇందులో మహిళలందరూ కలిసి ముగ్గులు వేశారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఒకరికొకరు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాబా ఇన్నా క్రిస్టల్ టౌన్షిప్ చైర్మన్ ఎం.ఎ.మజీద్ బాబా అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్షిప్ వాసులు, మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ పరిరక్షణ కమిటీ జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నారాయణపేట, జనవరి 13 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని ఆర్టీఐ పిసి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఆర్టీఐ పిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా దినేష్ వర్మను నియమించడం జరిగింది. అలాగే జిల్లా ఉపాధ్యక్షులుగా చిన్నయ్య , జిల్లా కార్యదర్శిగా కావలి కిరణ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ గా మాధవ్, నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీగా ఎడ్ల కుర్మయ్యను నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఏలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్ లను నియమించాల్సి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేయకుండా కమిషనర్ను నియమించి, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డ్ ను పెట్టాలని, అలాగే జిల్లా కమిటీ సభ్యులు అవినీతిని అంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు.

# కేటీఆర్ కు జ్ఞాపికను అందజేసిన బైరి మహేందర్



ఆలేరు, జనవరి 13(తీన్మార్ న్యూస్): ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు సాయిగూడెం నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన మాజీ మంత్రి వర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గంగదారి సుధీర్, వెల్మ రాజేష్, దండు మల్లికార్జున్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ



ఆలేరు, జనవరి 13(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో అయోధ్య రాముని పాదస్పర్శ అక్షింతల పంపిణీ కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక కలశాలతో ఊరేగింపుగా గ్రామంలోని వీధుల గుండా శ్రీరామ నామ భజన చేస్తూ ఇంటింటికి అక్షింతలు, అయోధ్య కరపత్రం అందజేశారు. జంగ గిరిజ, గంధమల్ల మనోజ్, జంగశౌర్య, గంధమల్ల సంజయ్, గంధమల్ల సంగీత్, గంధమల్ల అభిలాష్, జంగా హితాక్షి, సాహితి, గంధమల్ల హారిక, జంగా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తూరి భాస్కర్ గౌడ్ జ్ఞాపకార్థం గా అన్నదాన కార్యక్రమం





## – ప్రారంభించిన వారి కుమారులు సత్తూరి నవీన్, సత్తూరి శివకుమార్ గౌడ్

వనపర్తి టౌన్, జనవరి 13(తీన్మార్ న్యూస్): సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చెల్లిమిళ్ళ క్రికెట్ లీగ్ ఏర్పాటు చేశారు. క్రికెట్ లీగ్ లో ప్రతి సంవత్సరం స్వర్గీయనీయులైన సత్తూర్ భాస్కర్ గౌడ్ జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని సత్తూరి భాస్కర్ గౌడ్ కుమారులు నవీన్ గౌడ్, శివకుమార్ గౌడ్ మరియు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



ఇబ్రహీంపట్నం, జనవరి 13 (తీన్మార్ న్యూస్): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ శశాంక జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యా లనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలం దరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలాషించారు.

# నిరుద్యోగ హామీల అమలుపై శాసనమండలిలో ప్రశ్నించాలి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని కోరిన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి తిరుపతి**

హనుమకొండ, జనవరి 13 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందపరచిందని దాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వాన్ని శాసనమండలిలో అడగాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి తిరుపతి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని శనివారం కోరారు. శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హనుమకొండకు వచ్చిన సందర్భంగా ఆయనను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి కలసి నిరుద్యోగ యువత సమస్యలపై శాసనమండలిలో స్పందించాలని కోరారు. బిఆర్ఎస్ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రాకుండా పోయాయని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహించిందని, ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాన్ని ఓడించి, ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించారని, నిరుద్యోగ యువతకు విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం శాసన మండలిలో ప్రశ్నించాలని,



పెండింగ్లో స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ ఉన్నాయని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని, డీఎస్సీ ప్రకటిస్తానని, ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పినా ప్రభుత్వ హామీని అమలు కోసం ఒత్తిడి చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

# జన్మదిన వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు





**– ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్**

రామన్నపేట, జనవరి 13(తీన్మార్ న్యూస్): మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకాని నరేష్ నిరోధ దంపతుల కుమారుడు శ్రితిక్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు బోగారం గ్రామంలోని సాయిరాం పంక్షన్ లో జరిగిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ హాజరై ఆశీర్వదించారు.

ఈ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగపురం ప్రవీణ్, నాయకులు ఎస్కే మోహిన్, రాపోలు, శ్రీకాంత్, బైకాని మహేష్, మల్లేష్, గజరాజు సాయి, జేల్లా శ్రీను, నేర్లకంటి సాయి, అంతటి సంపత్, జింకల ప్రవీణ్, గోగు శ్రీను, సత్తయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పతంగులు ఎగరవేయు సమయంలో పిల్లలపై

## తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి

**– విద్యుత్ తీగల దగ్గర, సెల్ ఫోన్ టవర్ల దగ్గర పతంగులు ఎగురవేయకండి**

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వద్దే ద్యారంగుల బలరాం**

వనపర్తి టౌన్, జనవరి 13(తీన్మార్ న్యూస్): సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగరవేసే సమయంలో పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ద్యారంగుల వద్దే బలరాం తెలియజేశారు. పిల్లలు విద్యుత్ తీగల దగ్గర పతంగులు వేయరాదని, మరియు పతంగుల కోసం రోడ్ల వెంట పరుగులు తీయవద్దని, పతంగులు ఎగరవేసే సమయంలో ఒక్క మిద్దె పై నుంచి మరో మిద్దె పైకి దూకే ప్రయత్నం చేయవద్దని మరియు విద్యుత్ తీగలపై, స్తంభాలపై, చెట్లపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయవద్దని బలరాం పేర్కొన్నారు. పిల్లలు పతంగులు ఎగరవేయాలంటే కాళీ మైదానాల్లో లేదా క్రీడా ప్రాంగణాల్లో గాలిపటాలు ఎగరవేయాలని సూచించారు. పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని బలరాం



పేర్కొన్నారు.

# మునగ సాగు.. మంచి లాభాలు

అలంపూర్: ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. వర్షాధార పంటలు సాగు చేయడం గగనంగా మారింది. ఈ పరిస్థితులను అధిగమించడానికి రైతులు మునగ సాగుపై దృష్టి సారిస్తున్నారు. మునగ సాగు గతంలో బహు వార్షిక పంటగా ఉండేదని.. ప్రస్తుతం ఏక వార్షిక రకాలు అందుబాటులోకి వచ్చాయని అలంపూర్ ఏడీఏ సక్రియానాయక్ చెబుతున్నారు. సాగునీటి వసతి కింద ఏకకాలంలో సాగు చేసుకోవచ్చని వివరించారు. మునగలో మాంసకృతులు, ఖనిజ లవ ణాలు, ఐరన్, కాల్షియం, భాస్వరం, విటమిన్–సి, ఏ ఉంటాయి. ఆకుల నుంచి తీసిన రసానికి బ్యాక్టీరియాను తట్టుకొనే శక్తి ఉంటుంది. గింజల నుంచి బెన్ ఆయిల్ లభిస్తోంది. మునగ చెక్క నుంచి నీలం రంగు డైని తయారుచేసే అవకాశం ఉంటుంది. పంట సాగు సులభతరంగా ఉంటుంది. ఎకరాకు 250 గ్రాముల నుంచి 300 గ్రాముల విత్తనాలు అవసరం. 5 గీ9 అంగుళాల పాలిథిన్ సంచుల్లో ఎర్రమట్టి, పశువుల ఎరువులు, ఇసుక 2:1:1 నిష్పత్తిలో నింపి నీరుపోసి ఆరబెట్టాలి. పొలంలో మొక్కలు నాటిన వెంటనే నీరు పట్టాలి.

తర్వాత వాతావరణ పరిస్థితుల ఆధారంగా 7 నుంచి 10 రోజులకు ఒకసారి నీరందించాలి. పూత సమయంలో నీటి పారుదలలో ఒడిదుడుకులు ఉంటే పూత రాలిపోతుంది. కాపు సమయంలో 4 నుంచి



6 రోజులకు ఒకసారి నీరు పడితే పంట దిగుబడి పెరుగుతుంది. పొలంలో మొక్కలు నాటే సమయంలో రెండు కిలోల పశువుల ఎరువు, 250 గ్రాముల వేప పిండి, 250 గ్రాముల సూపర్ వేయాలి. మొక్క నాటిన 3, 6, 9 నెలలకు ఒకసారి మొక్కకు 100 గ్రాముల యూరియా, 75 గ్రాముల పొటాష్ వేసి నీరందించాలి. పొలంలో నాటిన మొక్క మూడు అడుగులు పెరిగిన తర్వాత కొన చివర్లను తుంచి వేయాలి. దీంతో పక్క కొమ్మలు అధికం అవుతాయి. పక్క కొమ్మ ఒకటి నుంచి రెండు అడుగులు పెరిగిన తర్వాత దాని చివర్లు తుంచి వేయాలి. దీంతో పక్క కొమ్మలపై చిరు కొమ్మలు ఏర్పడి చెట్టు గుబురుగా అవుతుంది.

# సింధు యక్షగానం జలంధర నాటక ప్రదర్శన

**– దేవదాయ శాఖ మరియు సంస్కృతిక శాఖ ఆదేశాల మేరకు**

**– ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అవరణంలో నాటకం**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 13(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం దేవదాయ శాఖ మరియు సంస్కృతిక శాఖ వారి ఆదేశాల మేరకు గురువారం నాడు ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవస్థానం ఆవరణంలో సింధు యక్షగానం జలంధర నాటకం ప్రదర్శించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ జినుకుంట్ల చంద్రయ్య, ఆలయ ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ గడ్డం నరసయ్య, బృందం గడ్డం శంకరయ్య, గడ్డం యాదయ్య, గడ్డం కాశయ్య, గడ్డం గోరయ్య, గడ్డం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తలకు మించిన పనిభారంతో సతమతమవుతున్న పోలీస్‌స్టేషన్ సిబ్బంది!




జడ్చర్ల:రెండు జాతీయ రహదారులు కలయికతో పాటు పారిశ్రామికంగా, వ్యాపార వాణిజ్యపరంగా, తదితర అనేక రంగాలకు సంబంధించి నిత్యం రద్దీని సంతరించుకున్న జడ్చర్లలో పోలీసుల సత్వర సేవల ఆవశ్యకత ఎంతైనా ఉంది. సకాలంలో పోలీసుల సేవలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాక నేరాలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సరైన నిఘా పెట్టలేని పరిస్థితి నెలకొంది. వీటికి తోడు ట్రాఫిక్ సమస్యను కూడా స్థానిక పోలీసులే పర్యవేక్షించాల్సి రావడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చోరీలు, తదితర నేరాల నియంత్రణ కష్టతరమైంది. వీటన్నింటి పరిష్కారానికి జడ్చర్లలో పోలీస్ సబ్‌డివిజన్ ఏర్పాటుతో పాటు ప్రత్యేకంగా రూరల్ పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తే తప్పా సమస్యల పరిష్కారానికి నోచుకోలేని పరిస్థితి నెలకొంది. జడ్చర్లలో రూరల్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. దశాబ్ద కాలంగా రూరల్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ బలంగా ఉంది. పట్టణం రోజు రోజుకు నలుదిక్కులా విస్తరిస్తుండటంతో పాటు ఓ వైపు 44వ నంబర్ జాతీయ రహదారి, మరో వైపు 167 నంబర్ జాతీయ రహదారి ఉన్నాయి. వీటితో పాటు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సెజ్, గ్రీన్ ఇండస్ట్రియల్ ఏరియాతో నియోజకవర్గం కేంద్రంగా ఉన్న జడ్చర్ల పోలీస్‌స్టేషన్ బిజీబిజీగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న పలు సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జడ్చర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో బాదేపల్లి, కావేరమ్మపేట(జడ్చర్ల) జంట పట్టణంతో పాటు మండల పరిధిలోని 45 గ్రామపంచాయతీలు, వాటి పరిధిలోని 23 అనుబంధ తండాలు, తదితర నివాస ప్రాంతాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో లక్షకు పైగా జనాభా ఉంది. ఒక్క జడ్చర్ల పట్టణంలోనే దాదాపు 80 వేలకు పైగా జనాభా ఉంది. ఇంత జనాభాకు సంబంధించి ఒకే ఒక పోలీస్‌స్టేషన్ ఉ ఒడటంతో ప్రజలకు సత్వర పోలీస్‌సేవలు అందడం లేదనే అపవాదు ఉ ంది. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతుండటంతో ట్రాఫిక్ నియంత్రణ కూడా పోలీసులే చూడాల్సి వస్తుంది. పట్టణంలోని నడిబొడ్డున జాతీయ రహదారులతో పాటు అంతర్రాష్ట్రీయ రహదారులు ఉన్నాయి. దీంతో వాహనాల రద్దీ తీవ్రంగా ఉంటుంది. రోడ్లు ఇరుగ్గా ఉండటంతో రాకపోకలు స్తంభించిపోతున్నాయి. జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది తలకు మించిన పనిభారంతో సతమతమవుతున్నారు. స్టేషన్‌లో సిబ్బంది కొరత కూడా వేధిస్తుంది. మండల పరిధిలోని సెజ్‌లో పరిశ్రమల సంఖ్య పెరుగుతుండటంతో అక్కడికి సంబంధించిన శాంతిభద్రతల సమస్యల పరిరక్షణ బాధ్యత పోలీసులపైనే ఉంటుంది. జిల్లాలోనే అధిక నేరాలు నమోదవుతున్న పోలీస్‌స్టేషన్లలో జడ్చర్ల ప్రధానంగా ఉంది. ప్రతి ఏడాది దాదాపుగా 500–600 వరకు కేసులు నమోదవుతున్నాయి. గత ఏడాది దాదాపు 800 పైచిలుకు కేసులు నమోదయ్యాయి.

# యాదాద్రి దేవస్థానానికి భోగ్ సర్టిఫికెట్ కి ఎంపిక

**– జాతీయ సర్టిఫికేట్ 'భోగ్' – బ్లిస్ ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్ గుర్తింపు**

**– ఆలయ అధికారులకు భోగ్ సర్టిఫికెట్ ను అందజేత**

**– చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్ రావు ఐఏఎస్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 13(తీన్మార్ న్యూస్): యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జాతీయ సర్టిఫికేట్ 'భోగ్' – బ్లిస్ ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్ గుర్తింపు లభించిన సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్ రావు ఐఏఎస్ శనివారం నాడు ఆలయ అధికారులకు భోగ్ సర్టిఫికెట్ ను అందచేశారు. అంతకుముందు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్ రావు ఐఏఎస్ స్వామివారిని దర్శించుకు న్నారు. అర్చక బృందం స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, అధికారులు ఉన్నారు. దేశంలో 70 పైగా దేవాలయాలు ఈ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోగా, తొలిసారిగా రాష్ట్రంలోని రెండు దేవాలయాలకు ఈ గుర్తింపు లభించిందని, దేశంలో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని వంటి ప్రముఖ దేవాలయాలకు మాత్రమే ఇప్పటి వరకు ఈ గుర్తింపు రాగా, తెలంగాణలో రెండు దేవాలయాలకు రావడం విశేషమన్నారు. కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం, యాదాద్రి, వర్గల్ దేవాయాలు సందర్శించి, నైవేద్యం, అన్నప్రసాదాల నాణ్యత, కిచెన్ నిర్వహణ, ఆహారం తయారు చేసే విధానం, ఈ క్రమంలో పాటిస్తున్న శుచి, శుభ్రత అంశాలపై పరిశీలన చేసింది. ఫుడ్ సేఫ్టీ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకున్న కేంద్ర బృందం భోగ్ గుర్తింపుకు రిఫర్ చేసింది. భోగ్ సర్టిఫికేట్ సాధించేందుకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ఎంతో కృషి చేసింది. ప్రోగ్రాం ప్రత్యేక నోడల్ అధికారిణిగా అడిషనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలోని బృందం యాదాద్రి, వర్గల్ దేవాలయాల్లో నైవేద్యం, అన్న ప్రసాదాలు తయారు చేసే క్రమంలో అనుసరించాల్సిన నాణ్యత ప్రమాణాల గురించి అవగాహన కల్పించారు. శుభ్రత విషయంలో పాటించాల్సిన పద్ధతులు వివరించారు. దీంతో కేంద్ర బృందం జరిపిన ఫైనల్ ఆడిట్ అనంతరం రాష్ట్రంలోని రెండు దేవస్థానాలకు మొట్ట మొదటి సారిగా భోగ్ గుర్తింపు లభించింది.






# పెరిగిన చలి.. గజగజ వణుకుతున్న జనం..

ఆదిలాబాద్ :తెలంగాణలో చలి క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకు కురుస్తున్న వర్షాలతో చలి తగ్గినప్పటికీ తాజాగా పెరుగుతోంది. రాత్రి కాకుండా పగలు కూడా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. రానున్న రెండు రోజుల్లో కూడా రాష్ట్రంలో చలిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. చలి తీవ్రత పెరగడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో చలి ఎక్కువగా ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఇవాళ పలు చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ సింగిల్ డిజిట్ కు గడిచిన 24 గంటల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా ఉ న్నాయి. అదిలాబాద్ జిల్లా బేల లో 9.4 గా కనిష్ట ఉష్ణోగ్రత లు నమోదైంది. కొమరంభీం జిల్లా సిర్పూర్ యూలో 10.4 డిగ్రీలు నమో దైంది. నిర్మల్ జిల్లా పెంబీలో 11 గా కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక మంచిర్యాల జిల్లా భీమినిలో 14.8గా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు సోమవారం కూడా చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. సాధారణంగా డిసెంబర్ మరియు జనవరిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. దక్షిణ తెలంగాణ లోనూ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. రానున్న రెండు



రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 11 నుంచి 15 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తోంది. ఇక ఏపీలోనూ చలి తీవ్రత పెరుగుతోంది. రెండు రోజుల పాటు దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. రాయల సీమలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరిం చింది. ఏపీ కంటే తెలంగాణలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి.

# రెడ్లరేపాక లో జరిగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సందర్శించిన సెంట్రల్ అబ్జర్వర్

**- కమల వర్ధన్ రావు ఐఏఎస్**

**- కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకునేలా చూడాలి**

**- ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 13(తీన్మార్ న్యూస్): జిల్లాలోని వలిగొండ మండలం, రెడ్లరేపాక గ్రామంలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సెంట్రల్ అబ్జర్వర్ కమల వర్ధన్ రావు ఐఏఎస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈఓ, తోపాటు ఐటి అసిస్టెంట్ మేనేజర్ బ్రిజెంద్ర మిశ్రా, తెలంగాణ రాష్ట్ర టీబీ ఆఫీసర్ డాక్టర్ ఏ.రాజేశం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.పరిపూర్ణ చారి, పివోఎన్సిడి డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, అధికారులు కలిసి సందర్శించారు. అనంతరం సెంట్రల్ అబ్జర్వర్ కమలవర్ధన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, సేంద్రియ ఎరువులతో పండిన పంటలు ఆరోగ్య దాయకమని, స్వీట్లు, ఉప్పు ఎక్కువగా తినకూడదని, వ్యాయామం, నడక ప్రతిరోజు ముఖ్యమని




అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎవరైనా మాట్లాడాలని కోరగా టీబి వ్యాధి వచ్చిన తగ్గిపోయినటువంటి జి.యాదమ్మ మాట్లాడుతూ టీబీ వచ్చినప్పుడు చాలా బాధపడ్డాను అని మందులు మరవకుండా ప్రతిరోజు వాడి వ్యాధి నుంచి కోలుకున్నానని, ఈ వ్యాధికి మందులు మరియు ప్రతినెల రూ.500/- రూపాయలు ప్రభుత్వ




ఆసుపత్రి నుండి ఇచ్చేవారని, మొత్తం మూడు వేల రూపాయలు అందినట్ల పౌష్టికాహారం కోసం ఇచ్చారని తెలిపారు. ఈ విధంగా సహాయ సహకార అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎన్సీడీ షుగర్ వ్యాధి, బిపి ఉన్న జె.నరసింహా, జె.మల్లయ్య మాట్లాడుతూ వారికి ప్రతినెల షుగర్ మరియు బిపి పరీక్షలు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు ఇస్తున్నారని తెలిపారు. అదేవిధంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.పరిపూర్ణ చారి మాట్లాడుతూ జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్సీడీ ద్వారా షుగర్ మరియు బీబీ పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నామని, టీవీ నివారణలో భాగంగా తెమడ పరీక్షలు నిర్వహించి టీవీ ఉన్నవారికి ప్రతినెల మందులు మరియు పౌష్టికాహారం కోసం ప్రతినెల రూ.500/- రూపాయలు ఉచితంగా ఇస్తున్నామని, అలాగే ఎన్సిడి పరీక్షలలో క్యాన్సర్ను కూడా గుర్తించి తగు వైద్య సహాయం చేస్తున్నామని మరియు



ఆయుష్మాన్ భారత్ కింద నమోదు చేసుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఉచిత ఆరోగ్య బీమా పథకం అందిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి ఆరోగ్య పథకాలు చేరేటట్లు చూస్తున్నామని, అలాగే ఆశా కార్యకర్త వరలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య పథకాలలో ప్రజలకి చేరవేయడం లో తమ వంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత, హెచ్ఈవో జి. ఇస్తారి, వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ సువర్ణ కుమారి, శేరి, ఎంపిహెచ్ఏ లక్ష్మి, ఎల్టి ప్రీతమ్, ఆశా కార్యకర్తలు, సర్పంచ్ అరుంధతి రమేష్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్, ఉప సర్పంచ్ కందుల నరేష్, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉజ్వల పథకం వారు, తదితరులు పాల్గొన్నారు.







# క్రికెట్ కిట్టు పంపిణీ



రాజాపేట, జనవరి 13(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో నవభారత్ యూత్ అసోసియేషన్ వారికి శనివారం గౌటే ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ క్రికెట్ కిట్ ను అందజేశారు. క్రికెట్ కిట్ ను గౌటే లక్ష్మణ్ అసోసియేషన్ సభ్యులకు అందించారు. యువత కు క్రీడలలో ప్రోత్సాహం అందించేందుకు తనవంతుగా సహకరించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గౌటే ఫౌండేషన్ లక్ష్మణ్ కు నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, రాజపేట ఎంపిటిసి దాచెపల్లి రాజు, రామ్మొగ్గల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, కోయ జాన్, బాలరాజు, సున్నం బట్టి రాజు, గౌటే అరుణ్, బాచి, కాకర్ల భరత్, గుర్రం శ్రవణ్, గొల్లపల్లి సాయి, ఎండి ముబారక్, కొంక భాస్కర్, పుంటి కూర చింటూ, సగ్గు ఆంజనేయులు, లక్ష్మణ్, ఎర్రబాబు, గాండ్ల వెంకటేష్, కరుణాకర్, మహేష్, కమలాకర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరాలయాన్ని దర్శించుకున్న కర్ణాటక మాజీ మంత్రివర్యులు రేవన్న



ఆలేరు, జనవరి 13(తీన్మార్ న్యూస్): కర్ణాటక మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు రెవన్న శనివారం మండలంలోని కొలనుపాక లో గల స్వయంభు సోమేశ్వర ఆలయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గంధమల్ల అశోక్, చీర శ్రీశైలం, నాయకులు కానుగు బాలరాజు గౌడ్, గౌండ్ల మఠం రాజశేఖర్, అమృతం బాలరాజు, ఆకుల రాజు, బండపల్లి మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సీటు కోసం పోటాపోటీ

అదిలాబాద్,: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం.. హ్యాట్రిక్ కోసం చూస్తున్న కారు పార్టీకి కలిసి వస్తుందా? పార్లమెంట్ పరిధిలో అన్ని స్థానాల్లో అప్రతిహత విజయాన్ని సాధించిన హస్తం పార్టీ హవా కొనసాగుతుందా? పార్టీల గెలుపు అభ్యర్థుల ఎంపికను బట్టి ఉంటుందా? క్షేత్ర స్థాయి బలాల్లో మార్పులు ఏమైనా జరుగుతాయా? అనే ప్రశ్నలపై పార్లమెంట్ పరిధిలో జోరుగా చర్చ సాగుతోంది. ఇంతకీ ఇక్కడ బరిలో దిగే అభ్యర్థులెవరు? ఈసారి సిట్టింగ్ అభ్యర్థి మారుతాడా? రాజకీయ పార్టీలు చేస్తున్నా వ్యూహలేంటి?అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో అందరి దృష్టి పార్లమెంట్ ఎలక్షన్స్‌పై పడింది. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ నియోజకవర్గంలో రాజకీయంగా, భౌగోళికంగా వైవిధ్యత కలిగి ఉంది. ఓ వైపు సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్ లాంటి పరిశ్రమలు, మరోవైపు వ్యవసాయం ఆధారంగా ఉన్న ఈ నియోజకవర్గంలో రాజకీయంగా ప్రస్తుతం కీలక మార్పులే వచ్చాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీదే హవా కొనసాగింది. ఒక మంథని మినహా అన్ని అసెంబ్లీ స్థానాల్లో కారు పార్టీ ఎమ్మెల్యేలే ఉండేవారు.. దీంతో రెండు సార్లు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులు సునాయాసంగా విజయం సాధించారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత సీన్ కంప్లీట్ గా చేంజ్ అయింది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అన్ని స్థానాలను హస్తం పార్టీ హస్తగతం చేసుకుని క్లీన్‌స్వీప్ చేసింది. అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా ఎంపీ సీట్ గెలవాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తుండగా... అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన రిజల్ట్‌ని రిపీట్ చేయాలని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. ఇక బిజెపి ఈసారి విన్నర్ గా నిలవాలని బలమైన అభ్యర్థిని బరిలోకి నిలపాలని చూస్తుంది. పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు స్థానం కాగా... ఆశావాహులు టిక్కెట్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. గత ఎన్నికల్లో బోర్లకుం ట వెంకటేష్ నేత ఎంపిగా విజయం సాధించగా... ఈసారి బిఆర్ఎస్ నుంచి ఆయనే బరిలోకి దిగుతారా? మరోకరికి ఛాన్స్ ఇస్తారా అనే చర్చ సాగుతుంది. బిఆర్ఎస్ తరుపున ధర్మపురి మాజి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్,చెన్నూర్ మాజి ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్లు ప్రధానంగా చర్చకు వస్తున్నాయి. ఇద్దరు కోల్ బెల్ట్ ప్రాంతంతో సంబంధాలున్న కావడంతో ఇద్దరిలో ఎవరికి అదిష్టానం ఛాన్స్ ఇస్తుందనేది ఆసక్తిగా మారింది. మరోవైపు ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్న బోర్లకుంట వెంకటేష్ నేత కూడా మరోసారి బరిలో ఉంటానని ధీమాగా ఉన్నారట. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పార్టీకి ప్రస్తుతం ఉన్న ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బలమైన అభ్యర్థి అయితేనే విజయం సాధించగలమని భావిస్తున్నారట కారు పార్టీ పెద్దలు. అందులో భాగంగానే ధర్మపురితో పాటు రామగుండం, ఇతర సింగరేణి ప్రాం తాల్లో ప్రభావం చూపగలిగే నేత అయిన కొప్పుల ఈశ్వర్ తాను బరిలో ఉండేందుకు సంకేతాలను పంపారట. మరోవైపు చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కూడా తన ప్రయత్నాలను ప్రారంభించారట. ఇద్దరు నేతలు కూడా మాల సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఇక్కడ గణనీయమైన సంఖ్యలో ఉన్న నేతకాని సామాజిక వర్గానికి చెందిన తనకు మరోసారి టికెట్ వస్తుందని అంచనాల్లో ఉన్నరట సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత.అధికార కాంగ్రెస్ పార్టీలోను ఆశావాహుల సంఖ్య పెరిగిందట. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తన వారసుడిగా వంశీ క్రిష్ణను బరిలో నిలపాలని చూస్తున్నారట. గతంలో వివేక్ తో పాటుగా ఆయన తండ్రి వెంకటస్వామి పెద్దపల్లి ఎంపిగా రాణించారు. అయితే వారి వారసుడిగా వంశీక్రిష్ణను తీసుకురావాలనేది వివేక్ కుటుంబ సభ్యుల ఆలోచనగా తెలుస్తుంది. ఇక



చెన్నూర్ ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలుకు ఎంపీ టికెట్ ఇస్తారన అప్పట్లో ప్రచారం సాగింది. ఆయన కూడా వివేక్ గెలుపు కోసం కృషిచేసారు. తాజాగా వంశీ పేరు ప్రచారం అవు తుండటం ఆసక్తిగా మారింది. ఇప్పటికే ఆ కుటుంబం నుంచి ఇదే పార్లమెంట్ పరిధిలో అన్నదమ్ములైన వివేక్, వినోద్ లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఎంపీ టికెట్ కూడా ఆ ఫ్యామి లీకి ఇస్తారా? మరోకరికి ఛాన్స్ ఇస్తారా అనేది వేచి చూడాలి.ఇక బీజేపీ సైతం అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు సిద్ధమ వుతుంది. ఒక్కసారైన పార్లమెంట్ సెగ్మెంట్ పై కాషాయం జెండా ఎగరవేయాలనేది ఆ పార్టీ నేతల టార్గెట్ గా తెలుస్తుంది. బీజేపీ నుంచి ధర్మపురి నుంచి పోటీ చేసిన ఓటమి పాలయిన ఎస్.కుమార్, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆశావాహుల లిస్టులో ఉన్నారు.

# అదిలాబాద్ ను వణికిస్తున్న చలిపులి

అదిలాబాద్, :ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, మంచిర్యాల అదిలాబాద్, ఆసిఫాబాద్, కొమరం భీం జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకు ఎక్కువవుతోంది. రికార్డు స్థాయిలో కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.ఈ క్రమంలో మనుషులే కాకుండా పశువులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పశువుల కోసం గోని సంచులు కుట్టించి తొడుగుతున్నారు. గత మూడు రోజులలో 12 డిగ్రీ ల నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.జిల్లాలోని సిర్పూర్ మండలంలో బుధవారం 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తెలంగాణలో నమోదైన అతి స్వల్ప ఉష్ణోగ్రతలలో అదిలాబాద్, కొమురం భీం, నిర్మల్ జిల్లాలు ఉండడం గమనారం.జిల్లాలోని గిన్నె దారిలో 8.1ళీ, అదిలాబాదులో 9.4 డిగ్రీలు, కొమురం భీం జిల్లాలో 10.4ళీ, నిర్మల్ జిల్లాలో 11 డిగ్రీలు, మంచిర్యాలలో 11.8ళీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెండు రోజులుగా చలిగాలు వీస్తుండడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే జంకుతున్నారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆరుబయటే ఎండలో పాఠాలు బోధిస్తున్నారు. అత్యల్ప ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలు కశ్మీరును తలపిస్తున్నాయి. జనాలు బయటికి వచ్చేందుకు జంకుతున్నారు, పల్లెలలో ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లడానికి రైతులు వెళ్తున్నారు. గ్రామీణ రోడ్లలో పొగమంచి ఏర్పడడంతో వాహనాలు నడపడానికి భయపడుతున్నారు

# కాంగ్రెస్ మైనస్... బీఆర్ఎస్ ప్లస్

హైదరాబాద్, : తెలంగాణలో దాదాపుగా పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాను ఎదుర్కొనేందుకు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తంటాలు పడుతుంది. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఈలోపాన్ని అసెంబ్లీ సమావే శాలు బయటపెట్టాయి. తమ పార్టీకి చెందిన లీడర్ ఓ స్టేట్‌మెంట్ ఇస్తే అది నిజమని నమ్మించేందుకు సోషల్ మీడియా చకచకా కొన్ని డాక్యుమెంట్లు చూపిస్తూ.. పోస్టులు పెట్టేస్తే.. వైరల్ చేస్తూ వచ్చింది బీఆర్ఎస్. అదే సమయంలో ప్రభుత్వం చెప్పే అంశాలు, నిజాలు, డాక్యుమెంట్లు ప్రజల్లోకి వెళ్లలేదు. దీనికి కారణం కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీ నంగా ఉండటమే.సోషల్ మీడియాలో కాంగ్రెస్ చాలాకాలంగా బలహీనం గానే ఉంది. జాతీయ స్థాయిలోనూ ఇదే పరిస్థితి. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సోషల్ మీడియాలో తమ అభివృద్ధిని చూపుతుంటే కాంగ్రెస్ మాత్రం ఆ స్థాయిలో వైఫల్యాలను ఎత్తి చూపడం లేదు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అదే పరిస్థితి. బీఆర్ఎస్ ఓడిపోయినా సోషల్ మీడియాలో బలంగా ఉంది. కాంగ్రెస్ మాత్రం బలహీనంగా ఉంది. బీజేపీకి దీటుగా బీఆర్ఎస్ సోషల్ మీడియాను బలోపేతం చేశారు ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో బాగా తెలుసు. అందుకే ఆయన మొదటి నుంచి బీఆర్ఎస్ సోషల్ మీడియాను ఊహించని విధంగా బలపరుస్తూ వచ్చారు. దానిపై చాలా పెట్టుబడి పెట్టారు. దేశ విదేశాల్లో సోషల్ మీడియా సైన్యన్ని సిద్ధం చేసుకున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓ అంశాన్ని ట్రెండ్ చేయాలనుకుంటే ఇట్టే చేస్తుంది. కేటీఆర్ ఐటీ మినిస్టర్ ఎపిసోడ్ దీనికి ఊదహరణ. అనుకుంటే తాము అనుకున్న టాపిక్ ను ఓ గంట అయినా ట్రెండింగ్ లో ఉంచగల రు.అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థకృతంగా తమ సోషల్ మీడియా సైన్యాన్ని బలపర్చుకోవడం వల్ల.. ఇప్పుడు విపక్షంలోకి పోయినా పెద్దగా నష్టం జరగడం లేదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందు తేలిపోతున్న కాంగ్రెస్ ఇప్పుడు పొలిటికల్ జనరేషన్ వేరుగా ఉంది. నేరుగా అసెంబ్లీ సమావేశాలు లైవ్ చూసి.. తమకు తాము ఏది మచో.. చెడో నిర్ణయించుకునే స్థితిలో మిలేనియల్స్ లేరు. పైగా వారికి చూసేంత తీరిక లేదు. నిజమో అబద్దమో..సోషల్ మీడియాలో వచ్చేదే నమ్ముతున్నారు. అందుకే రాజకీయ పార్టీలు సోషల్ మీడియా సైన్యాలను పెంచుకుంటూ పోతున్నాయి. కానీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సోషల్ మీడియా వ్యవస్థ కనిపించడం లేదు. ఇదే అధికార పార్టీకి పెద్ద మైనస్‌గా మారింది.ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌పై కోపంతో కొంత మంది టీడీపీ సానుభూతిపరులు పని చేశారు. బీఆర్ఎస్‌తో వాదనలు పెట్టుకున్నారు. కానీ కాంగ్రెస్ వైపు నుంచి సరైన సోషల్ మీడియా పోరాటమే కనిపించలేదు. ఆ లోపం అధికారంలోకి వచ్చిన తరవాత ఇంకా కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశా ల్లో బీఆర్ఎస్ వాయిసే ఎక్కువగా వైరల్ అవుతోంది. అని నింపాదిగా ఉంటే.. అబద్ధమే నిజమవుతుంది. సోషల్ మీడియా ప్రభావం రాజకీయాల్లో పెరిగిన తర్వాత ఎన్నో ఇలాంటివి జరిగాయి. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా తన సోషల్ మీడియాను బలోపేతం చేసుకోవాలి.12క్రిస్ట మస్ వేడుకల్లో పాల్గోన్న మంత్రి తుమ్మల ఖమ్మం నగరంలోని వైరా రోడ్ ఆర్సీఎం చర్చ్ క్రిస్టమస్ వేడుకల్లో వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గోన్నారు.

# బీజేపీలో ఇంచార్జీల టెన్షన్

హైదరాబాద్, : భారతీయ జనతా పార్టీలో ఏ రాష్ట్రానికి లేనంత మంది ఇంఛార్జ్‌లు తెలంగాణకు ఉన్నారు. ఇద్దరు జాతీయ ప్రధాన కార్యదర్శులు ఇంఛార్జ్‌లుగా ఉన్నారు. అయిన తెలంగాణలో ఆ పార్టీ ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోయింది. ఎక్కువ మంది ఇంఛార్జ్‌లు ఉండడం సమన్వయం లేకపోవడంతో పార్టీపై ప్రభావం పడ్డదని పార్టీ వర్గాలే భావిస్తున్నాయి. ఇప్పటికైనా ఎవరో ఒకరినే ఇంఛార్జ్‌గా పెడితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ప్రస్తుతం బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌లుగా ఇద్దరు జాతీయ ప్రధాన కార్యదర్శులు ఉన్నారు. సునీల్ బన్సల్, తరుణ్ చుగ్ రాష్ట్ర పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. అంతేకాదు రాష్ట్ర వ్యవహారాల సహ ఇంఛార్జ్‌గా జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ ఉన్నారు. జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ ఎలాగూ ఉన్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల ఇంఛార్జ్‌గా ప్రకాష్ జవదేకర్‌ను ఆ పార్టీ నియమించింది. తెలంగాణ రాష్ట్రంపైన ప్రత్యేక దృష్టి పెట్టిన బీజేపీ హై కమాండ్ ఎక్కువ మంది నీ ఈ రాష్ట్రానికి పంపించింది. బీజేపీ.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. పార్లమెంట్ ఎన్నికలకు ఆ పార్టీ సమాయత్తం అవుతుంది.

# పంట వైట్కవిధ్యం.. ఆదాయం అధికం!

ఖమ్మం :అంతర సేద్యం లేదా పంటమార్పిడి ద్వారా ఒక రైతు తన పొలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించటమే పంట వైవిధ్యం. ఈ విధానం ద్వారా అధికాదాయం సముపార్జించవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యంలో నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలవగా ఆ తరువాత ఖమ్మం జిల్లా కొనసాగుతోంది. ఆయిల్‌పామ్ సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండటం విశేషం. గతంలో రైతులు తమ పొలాల్లో వివిధ పంటలు, రకరకాల వంగడాలు సాగు చేసేవారు. కాలక్రమేణా ఒకే రకమైన పంటలను పండించటం మొదలుపెట్టారు. నేల ఆరోగ్యంలో పంటల వైవిధ్యం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల భూసారం మెరుగుపడుతుంది. చీడపీడల ఉద్ధృతి తగ్గుతుంది. రసాయన ఎరువులు, కలుపు నివారణ మందులు, క్రిమిసంహారక మందులపై ఎక్కువగా ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఏటా ఒకే పంటను సాగు చేయటం వల్ల చాలా నష్టాలు చేకూరతాయి. ముఖ్యంగా నేల ఆరోగ్యం, పంటల దిగుబడిపై ప్రభావం



చూపుతుంది. భూమిలో ఉండే పోషకాల్లో సమతుల్యత దెబ్బతింటుంది. ఒకే పంటను పొలంలో ప్రతి సంవత్సరం సాగు చేయటం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి. సిఫారసు చేయని, సాగుకు అనువుగాని భూముల్లో ఆయా పంటలను పండించటం వల్ల రకరకాల సమస్యలు తలెత్తుతాయి. పెట్టుబడులు కూడా పూడని పరిస్థితులను రైతులు ఎదుర్కొంటారు.

# వరంగల్ ఎంపీ కోసం నేతల హడావిడి

వరంగల్, : పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలో హడావుడి మొదలైంది. ఆశావాహులు తెగ ఆరాటపడుతున్నారు. కానీ ఆ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అక్కడ ఇప్పటికే ఆశావాహులు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంటే, ప్రధాన రాజకీయ పార్టీలన్నీ గెలుపు వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి.. ఇంతకీ ఆ స్థానం ఏది..? ఆ స్థానంపై ఎందుకంత ఫోకస్ పెరిగింది..? టిక్కెట్ కోసం ఆరాటపడుతున్న ఆ నేతలు ఎవరు..? అన్నదీ ఆసక్తి రేపుతోంది.పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా మారింది. ఎస్సీ రిజర్వ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు అశావాహులు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల్లో విపరీతమైన పోటీ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు ఈసారి విశ్రాంతి తప్పదనే ప్రచారం జోరు అందుకుంది. ఆయన స్థానంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. లేదంటే స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆయన కాదంటే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను బరిలోకి దింపే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీలో హాట్ హాట్ చర్చ జరుగుతుంది..ఇక అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు వరంగల్ పార్లమెంట్ స్థానం ఆసక్తికర చర్చగా మారింది. ఈ నియోజవర్గ ఇంచార్జ్‌గా కొండా సురేఖను పార్టీ అధిష్టానం నిర్ణయించి పావులు కదుపుతోంది. ఈ స్థానం నుండి పోటీకోసం మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇదే పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలైన దొమ్మటి సాంబయ్య కూడా ఇదే స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని పార్టీ అధిష్టానాన్ని వేడుకుంటున్నారు.. ఇంకొక వైపు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు ఉన్న అద్దంకి దయాకర్ కూడా ఇదే స్థానం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది. మరొక



వైద్యుడు, ఒక సీనియర్ దళిత జర్నలిస్టు కూడా ఈ స్థానం నుండి పోటీకోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ అభ్యర్థిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.ఇదిలావుంటే పొత్తులో బాగంగా కమ్యునిస్టు నేతలు కూడా ఈ స్థానం డిమాండ్ చేసే అవకాశం ఉంది. అయితే వరంగల్ పార్లమెంట్ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందారు? కేవలం ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లుగా సమాచారం? ఆ బలమైన దళిత నేత ఎవరూ..? ఎవరికి టిక్కెట్టు దక్కుతుంది అనేదీ ఆసక్తికరంగా మారింది.ఇక భారతీయ జనతా పార్టీ నుండి మంద కృష్ణ మాదిగను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాతో సత్సంబంధాలు ఉన్న మందకృష్ణను వరంగల్ పార్లమెంటు స్థానం నుండి బరిలోకి దింపితే మాదిగలంతా గంప గుత్తగా బీజేపీ వైపు ఉంటారని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆశావాహులు ఆరాటపడుతున్నారు. కానీ ధన బలం, ప్రజాబలం కలిగిన నేతలను బరిలోకి దింపేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో మేధోమథనం జరుగుతున్నట్లు సమాచారం

# నిరుద్యోగులను నిండా ముంచిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం

## స్థానికులకే ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్

కమాన్ పూర్:పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లో సింగిరెడ్డి పల్లి,చందన పూర్,మంగల్పల్లి,పెద్ధం పెట్, ముస్త్యాల,సుందిల్ల సింగరేణి ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువత ఈరోజు తెలంగాణ ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల కన్వీనర్ పెర మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఒబి కంపనీలైన అర్ వి అర్,పి సి పటేల్ కంపెనీ యాజమాన్యాలను కలిసి స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని ప్రభావిత గ్రామాల నిరుద్యగ యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే భూములు కోల్పోయి ఉపాధి కోల్పోతున్న ప్రభావిత గ్రామ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తన మన అనుకున్న వాళ్ళకే ఉద్యోగాలు కల్పించారు మరియు ఒక కంపెనీలో ఉద్యోగం కావాలి అంటె 50 నుండి లక్ష వరకు వసూలు చేశారు.అధికారం ఉంది అని వాళ్ళు అడింది ఆట పాడింది పాటగా మారి ప్రభావిత గ్రామ నిరుద్యోగులను నిండా ముంచారు.బి ఆర్ ఎస్ కండువా కప్పుకుంటేనే ఉద్యోగం అంటూ గ్రామాల ప్రజా ప్రతినిదులు బెదిరింపులకు పాల్పడుతూ నియంత పాలన కొనసాగించారు.కనీసం ఇప్పటికైనా గడిల పాలన పోయి ప్రజల పాలన అందించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది ఇకనుండి అయిన పార్టీలకు అతీతంగా ప్రభావిత గ్రామ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ రామగిరి



మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు సుందిల్ల ఎం పి టి సి జనగామ హేమలత బుచ్చిబాబు, ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ఈగ ప్రశాంత్, సుందిల్ల మాజీ సర్పంచ్ మర్కా స్వామి,సింగిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు, ముస్త్యాల మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు,ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ముస్త్యాల గ్రామ అధ్యక్షుడు కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ రామస్వామి. ముస్కుల నరేందర్ రెడ్డి,వేముల సతీష్,హరీష్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగ యువకులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారంకు పోటెత్తిన భక్తజనం..

వరంగల్ : 2024 మేడారం మహాజాతరకు ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మహాజాతర తేదీలను ఖరారు చేశారు. కానీ భక్తజనం మాత్రం ముందే లక్షలాదిగా మేడారంకు తరలి వస్తున్నారు. మూడు రోజులు వరుసగా సెలవుదినాలు రావడంతో లక్షల సంఖ్యలో భక్తులు మేడారంకు క్యూ కట్టారు. సమ్మక్క-సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ, ఛత్తీస్గడ్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారక్క దేవతలు దర్శించుకుంటున్నారు. సమ్మక్క-సారక్క దేవతలకు ప్రీతికరమైన నిలువెత్తు బెల్లం మొక్కులు సమర్పిస్తున్నారు.రోజుకు లక్షకు పైగానే భక్తులు సమ్మక్క సారక్క దేవతలు దర్శించుకోవడం చర్చగా మారింది. జాతరకి ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో ముందే ఎందుకు తరలివస్తున్నారని చర్చ జరుగుతుంది. అయితే జాతర సమయం వరకు మళ్లీ కరోనా కేసులు పెరిగిపోతే రావడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందస్తుగా వచ్చి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నామని కొందరు స్థానికులు అంటున్నారు.మరికొందరు



స్థానికులు మాత్రం జాతర సమయంలో లక్షలాది మంది భక్తులతో కిక్కిరిసిపోయి ఉంటుంది. జాతర సమయంలో తోపులాటలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి కుటుంబ సమేతంగా ఆ సమయంలో దర్శనం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందే వచ్చి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుంటున్నామని అంటున్నారు. సమ్మక్క సారక్క దేవతలకు ప్రీతికరమైన బెల్లం మొక్కులు సమర్పించడంతో పాటు కోళ్లు, మేకలను మొక్కులు చెల్లించుకుంటున్నారు

# అన్నం పెట్టక వదిలేశారు



కరీంనగర్, : అమ్మ.. ఈ సృష్టిలో గొప్ప పదం. తన బిడ్డల ఎదుగుదల కోసం అహర్నిశలు శ్రమించి , నిరంతరం వారి బాగు కోసమే ప్రతీ తల్లి పరితపిస్తుంది. అలాంటి మాతృమూర్తులను కొందరు ప్రబుద్ధులు వృద్ధాప్య దశలో నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. నవ మాసాలు మోసి పురిటి నొప్పులను భరించి తమకు జన్మనిచ్చిన తల్లినే పోషించలేమంటూ అనాథలా వీధుల పాలు చేస్తున్నారు. దీంతో వృద్ధాప్య దశలో మనవలు, మనవరాళ్లు, కుటుంబంతో సంతోషంగా గడపాల్సిన ఎందరో మాతృమూర్తులు బుక్కెడు బువ్వ కోసం ఆర్తిగా ఎదురు చూసే పరిస్థితి నేడు సమాజంలో కనిపిస్తోంది. తాజాగా, కరీంనగర్ జిల్లాలో ఓ 80 ఏళ్ల వృద్ధురాలిని కుమా రుడు పట్టించుకోకుండా నడిరోడ్డుపై అలానే వదిలేశాడు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడిపల్ గ్రామానికి చెందిన బొల్లం ఎల్లమ్మకు నలుగురు సంతానం. ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎల్లమ్మ భర్త వీరమల్లు అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. పెద్ద కొడుకు, చిన్న కుమార్తె కూడా అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. ప్రస్తుతం ఆమెకు చిన్న కుమారుడు బొల్లం సాంబయ్య, పెద్ద కూతురు ఉన్నారు. కాగా, వృద్ధురాలు ఎల్లమ్మ గ్రామంలోని చిన్న కుమారుడు వద్ద కొంత కాలం, పెద్ద కుమారుడి కుటుంబం కొంత కాలం చూసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎల్లమ్మ పెద్ద కుమారుడు రాజయ్య కుటుంబ సభ్యులు మహారాష్ట్రలో నివాసం ఉంటున్నారు. వారి వంతు ప్రకారం ఆమెను చూసుకున్నారు. తమ వంతు ముగిసిన అనంతరం మహారాష్ట్రలో ఉండే పెద్ద కోడలు వృద్ధురాలిని తీసుకొచ్చి చిన్న కుమారుడి ఇంటి వద్ద వదిలేశారు. ఆమెకు తన మరిదితో మాటలు లేకపోవడంతో స్థానికంగా ఉండే పెద్ద మనుషులకు చెప్పేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, వృద్ధురాలిని చిన్న కుమారుడి కుటుంబ సభ్యులు ఇంట్లోకి తీసుకెళ్లకుండా ఆటోలో పాత ఇంటి సమీపంలో రోడ్డు పక్కన దించేసి వెళ్లిపోయారు. రోడ్డు పక్కన ఉన్న వృద్ధురాలి పరిస్థితి చూసి చలించిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని, పూర్తి విషయం తెలుసుకుని చిన్న కుమారుడు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అయినా, వారు వృద్ధురాలిని ఇంట్లోకి తీసుకెళ్లేందుకు నిరాకరించారు. దీంతో స్థానికులే ఆమెను శిథిలావస్థలో ఉన్న పెద్ద కుమారుడి ఇంట్లో ఉంచారు. రాత్రంతా చీకట్లో ఆమె బిక్కుబిక్కు మంటూ కాలం గడిపినట్లు చెప్పారు. అయితే, రాత్రి చిన్న కుమారుడు తల్లికి భోజనం తెచ్చాడని, ఆ శిథిల ఇంట్లోనే ఉంచి భోజనం పెడతానని అతను చెప్పినట్లు స్థానికులు పేర్కొన్నారు. 80 ఏళ్ల వృద్ధురాలికి ఈ పరిస్థితి రావడం బాధాకరమని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. మరోవైపు, ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లగా, ఉమెన్ వెల్ఫేర్ కమిటీ అధికారులను గ్రామానికి పంపి విచారణకు ఆదేశించారు. అయితే, ప్రస్తుతం వృద్ధురాలిని ఎవరు చూసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది.

# రోడ్డు విస్తరణలో సగానికి కోల్పోయిన మార్చురీ గది

కొమరం భీమ్: బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీ గది నిర్వహణ కొరవడడంతో అధ్వానంగా తయారైంది. సరైన వసతి, సౌకర్యాలు లేక మృతదేహాలను భద్రపర్చలేని దుస్థితి. పోస్టుమార్టం నిర్వహణకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కనీస సదుపాయాలు లేక మార్చురీ సమస్యలకు నిలయంగా మారింది. దశాబ్దాలుగా తీవ్ర నిరాదరణకు గురవుతోంది. సదుపాయాల కల్పనలో అంతులేని నిర్లక్ష్యం జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణ మార్చురీ గదికి శాపమైంది. హైదరాబాద్-చంద్రపూర్ జాతీయ రహదారి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ముందు నుంచి వెళ్తోంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మార్చురీ గది సగం వరకు కోల్పోవాల్సి వచ్చింది. ప్రహరీని పూర్తిస్థాయిలో పడగొట్టారు. ఈ పరిణామాల క్రమంలో గది అనివార్యంగా రోడ్డెక్కింది. జాతీయరహదారికి అనుబంధంగా ఏర్పాటు చేసిన సర్వీసు రోడ్డు భూభాగంలోకి వచ్చేసింది. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో ఆరుబయటే మృతదేహాలకు పోస్టుమార్టం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధమని తెలిసినా పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏరియా ఆస్పత్రికి దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రహరీ క్రమంగా కూల్చివేతకు గురై ఆనవాళ్లు లేకుండా పోతోంది. ప్రస్తుతం ఆస్పత్రి ముందు భాగంలో ఉన్న ప్రహరీ జాతీయ రహదారి విస్తరణలో కూల్చివేతకు గురైంది. పాత భవనం పక్కనున్న ప్రహరీని రాకపోకలు సాగించడానికి వీలుగా కొందరు పడగొట్టారు. దీంతో ఆస్పత్రి ఆవరణలో మూగజీవులు సంచరిస్తున్నాయి. ప్రహరీని పునర్నిర్మించాల్సి ఉండగా పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణలో మార్చురీ గది సగం వరకు కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పోస్టుమార్టం చేయడానికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కొత్త గది నిర్మాణానికి, మార్చురీలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం, కూల్చివేతకు గురైన ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్



కమిషనర్‌కు నాలుగు నెలల క్రితం ప్రతిపాదనలు పంపాం. ఇంత వరకు నిధులు మంజూరు కాలేదు. ఎమ్మెల్యే వినోద్ దృష్టికి కూడా తీసుకెళ్లాం.- డాక్టర్ జీ.రవి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, బెల్లంపల్లి పోస్టుమార్టం గదిలో మృతదేహాలను భద్రపర్చడానికి కనీసం నాలుగైదు బాడీఫ్రీజర్లు అందుబాటులో ఉంచాల్సి ఉండగా బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. నెలకు గరిష్టంగా 20 వరకు మృతదేహాలు బెల్లంపల్లి మార్చురీకి వస్తుంటాయి. రైలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలను కొన్నిరోజుల పాటు మార్చురీలో భద్రపర్చాల్సి ఉంటుంది. ఒక్కోసారి రెండు, మూడు వరకు గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు వస్తుంటాయి. వీటిని భద్రపర్చడానికి బాడీఫ్రీజర్లు అవసరం. అవి లేకపోవడంతో మృతదేహాలు కుళ్లిపోయి దుర్వాసన వేసిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పాలకులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్చురీలో ఏసీ, ఇతర సౌకర్యాలు కల్పించడంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా మృతదేహాల నుంచి వెలికి తీసిన ఆర్గాన్స్‌ను భద్రపర్చడానికి పోస్టుమార్టం గదికి అనుబంధంగా ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆఊసే లేకుండా పోయింది.

# ఆర్టీసీ కార్గోలో ఫోన్లు మాయం

మహబూబ్ నగర్,: ఆర్టీసీ కార్గో పార్సిల్ లో పంపిన ఫోన్లు మాయం మహబూబ్ నగర్ జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. గడచిన కొన్ని నెలలుగా ఫోన్లు పంపేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మొబైల్ ఫోన్ డీలర్స్ అసోషియేషన్ ఆర్టీసి కార్గో సర్వీసును ఉపయోగించుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరు వ్యాప్తంగా ఇక్కడి నుంచే వివిధ గ్రామాలకు, పట్టణాలకు సెల్ ఫోన్ల సేల్స్ నిర్వహిస్తున్నారు. అయితే మిగిలిన కొరియర్ సర్వీస్ లతో పోల్చితే ఆర్టీసి కనెక్టివిటీ బాగుంటుందని భావించారు. ఏ గ్రామం, పట్టణానికైన సులువుగా, వేగంగా ఫోన్లు పంపించవచ్చని గడచిన కొన్ని నెలలుగా ఆర్టీసి కార్గో సర్వీస్ మీద ఆధారపడ్డారు. అవసరం మేరకు వివిధ గ్రామాల్లోని మొబైల్ ఫోన్ల షాప్ లకు ఆర్డర్ మేరకు సరఫరా చేస్తున్నారు.అయితే ఎనిమిది నెలల క్రితమే మొబైల్ ఫోన్ల పార్సిల్ ఒకటి గమ్యానికి చేరలేదు. కొద్ది రోజులు వేచిచూసి ఆర్టీసి కార్గో సర్వీస్ నిర్వాహకులను ఆశ్రయించారు. వారి నుంచి నిర్లక్ష్యపు సమాధానం వచ్చిందని డీలర్లు తెలిపారు. దీంతో ఆర్టీసి పై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై విచారణ చేసి పార్శిల్ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎలాంటి స్పందన లేకపోవడంతో పోలీసులను సైతం ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్లో అధికారుల హామీతో వెనక్కి తగ్గారు. కానీ ఇప్పటివరకు ఆ పార్శిల్ అడ్రస్ లేదని వాపోతున్నారు. అప్పటి నుంచి తరచూ పార్శిల్ లు గమ్యానికి చేరడం లేదని మహబూబ్ నగర్ మొబైల్ ఫోన్ డీలర్స్ అసోషియేషన్ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధీనంలో




ఆర్టీసి కార్గో సర్వీస్ ను ఆశ్రయిస్తే ఇలాంటి పరిణామాలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఇటీవలే మూడు, నాలుగు పార్శిల్ లు గమ్యం చేరలేదని ఎక్కడున్నాయో ఎవరు చెప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నరు. ఆర్టీసి పై అధికారులను ఆశ్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్న ముందడుగు పడడం లేదని చెబుతున్నారు. దీంతో మళ్లీ పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించారు.తాము పంపుతున్న ఫోన్ల పార్శిల్ ల పై మొబైల్ పరికరాలు అని పేర్కొంటున్నారని? వాటి వల్ల తాము నష్టపోతున్నామని మొబైల్ ఫోన్ డీలర్స్ అసోషియేషన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఫోన్ల విలువ వేల రూపాయిలు ఉంటే కార్గో సర్వీస్ పార్శిల్ పై వందల రూపాయల విలువ ఉంటుందని పేర్కొంటున్నారు. తాజాగా పంపిన పార్శిల్ లు మిస్ అయ్యాయని చెబితే పార్శిల్ విలువ ఆధారంగా డబ్బులు చెల్లిస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# ఘరానా ముఠా గుట్టురట్టు




ఇచ్చోడ: తెల్లకాగితాలతో కరెన్సీ నోట్లు తయారు చేస్తామని నమ్మించి మోసం చేసిన ముఠాను పట్టుకున్నట్లు ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ తెలిపారు. ఇచ్చోడలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించాడు. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాకు చెందిన కొంత మంది కొన్ని రోజులుగా ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో స్థావరాలను ఏర్పాటు చేసుకొని చీరలను విక్రయిస్తున్నారు. ఈ నెల 19న సిరికొండ మండలంలోని రాజంపేట్‌లో పరిమల్‌గొండ్, కువర్‌దేవిగొండ్‌లు ఇద్దరు మోటార్ బైక్‌పై రాజంపేట్‌లో చీరలను విక్రయించడానికి వెళ్లారు. స్థానికుడైన పెందూర్ జంగుతో మాటలు కలిపారు. తనకు సంతానం లేదని జంగు వారితో తెలిపాడు. అయితే సంతానం కావాలంటే ముందుగా ఇంట్లో లక్ష్మి ఉండాలని, తెల్లకాగితాలతో కరెన్సీ నోట్లు తయారు చేసి ఇస్తామని చెప్పారు. తమ వద్ద అదృష్టశక్తి ఉందని, జంగును మరింత నమ్మించడానికి తమ వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ బకిట్లో నీళ్లు పోసి అందులో కెమికల్ పోశారు. ముందుస్తుగానే బకిట్లో రెండు వందల నోట్లు రెండు పెట్టి రెండు తెల్లకా గితాలను అందులో వేసి కొద్ది సేపటికి తెల్లకాగితలను వారికున్న నైపుణ్యంతో మాయం చేసి ముందుగా బకిట్లో పెట్టిన రెండు వందల నోట్లను తీసి చూపించారు. లక్షకు కోటి రూపాయలు చేసి ఇస్తామని నమ్మించారు. 21వ తేదీన రూ. 3లక్షలు తీసుకుని తన భార్యతో కలిసి రాజంపేట్ నుంచి ఇచ్చోడ బైపాస్ రోడ్డులో వారిని కలిశాడు. అప్పుడే కారులో వచ్చిన గురువు వద్దకు జంగును తీసుకెళ్లి కలిపారు. ఇంత పెద్ద నగదును తయారు చేయడానికి కావాల్సిన కెమికల్ అందుబాటులో లేదని, గంటలో వాటిని తయారు చేసి తీసుకొస్తానని జంగు వద్ద ఉన్న రూ. 3లక్షలు తీసుకొని వెళ్లిపోయారు. సాయంత్రం వరకు వారు రాకపోవడంతో జంగు అక్కడి నుంచి రాజంపేట్‌కు వెళ్లిపోయాడు. మోసపోయినట్లు గ్రహించిన జంగు ఈ నెల 22న సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# విద్యుత్ వైరు తొలగింపుపై వివాదం..



ఖానాపూర్: పట్టణంలోని 5వ వార్డు పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో బోరుకు ఉన్న విద్యుత్ వైరు తొలగింపుపై వివాదం నెలకొంది. దీంతో కాలనీకి చెందిన ఇరువురు అక్కడికి చేరుకుని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. కాలనీలోని పలువురి ఇళ్లకు బోరు ద్వారా నీటి సరఫరా సదుపాయాన్ని ఏర్పాటు చేస్తే రాత్రుళ్లు కొంతమంది బోరును నడిపిస్తుడడంతో గతంలో పలుమార్లు బోరు కాలిపోయిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పరిమి సురేశ్ తెలిపారు. బోరు నడుస్తున్న ప్రతీసారి తాము బోరును ఎన్నిసార్లు ఆఫ్ చేసిన వారు తీరుమార్చుకోవడం లేదని పేర్కొన్నారు. దీంతో తాను విద్యుత్ సరఫరా నిలిపివేసేందుకు వైరును తొలగిస్తే విద్యుత్ షాక్ పెట్టానని, తనపై దుష్ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. బోరు కాలిపోయిన సమయాల్లో మున్సిపాలిటీ నుంచి ఎవరు స్పందించకపోవడంతో తానే సొంత డబ్బులతో బోరు ఏర్పాటు చేయడంతో పాటు మరమ్మతులు చేయించానని తెలిపాడు.

# పీఎఫ్ అదాలత్' తో తక్షణ పరిష్కారం



మురళీనగర్: నిధి ఆప్ కే నిఖత్ (పీఎఫ్ అదాలత్) ద్వారా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం కుదురుతుందని ఈపీఎఫ్ విశాఖ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వి.రామకృష్ణ తెలిపారు. పీఎఫ్ ఖాతాదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిర్లా కూడలి లక్ష్మీ హ్యుందయ్‌లో నిర్వహించిన పీఎఫ్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెలా27న జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కార్యక్ర మాన్ని నిర్వహిస్తా మన్నారు.ఆరోజుసెలవు అయితే తర్వాత రోజు కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. ఇందులో ఖాతాదారులు పీఎఫ్ సంబం ధిత సమస్యలపై దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. వారం రోజుల ముందుగానే వేదిక వివరాలు తెలుపుతామని, విశాఖపట్నం రీజినల్ కార్యాలయం నోటీస్ బోర్డులో వివరాలు ప్రదర్శిస్తామని తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబం ధించి 12 దరఖాస్తులు రాగా 11 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిం చారు.సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ టి.నాగేశ్వర రావు, సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. తదుపరి కార్యక్రమాన్ని జనవరి 27న నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# కేంద్రం దిగి వచ్చే వరకు ఉద్యమం



సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్. నర్సింగరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరానికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా డీఆర్ఎం ఆఫీస్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ మన్మథరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను జిందాల్‌కు కట్టబెట్టేందుకు రహస్య ఒప్పందం చేసుకుందన్నారు. బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదని ప్రకటించడాన్ని తప్పుబట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆదినారాయణ, వెంకట సుబ్బయ్య, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి నాగభూషణం, ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకటేశ్వర్లు, సీఎఫ్‌టీయూఐకి చెందిన సురేష్‌బాబు, టీఎన్‌టీయూసీ ప్రతినిధి రామ్మోహన్‌రావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి, బొడ్డు కల్యాణరావు, దొమ్మేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగరంలోని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూర్మన్నపాలెం దీక్ష శిబిరం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు భారీ బైక్ ర్యాలీగా వెళ్లి, సంఘీభావం తెలిపారు. పోరాట కమిటీ నాయకులు అయోధ్యరావ్ డి.ఆదినారాయణ నీరుకొండ రామచంద్రరావు, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు



విశాఖ: జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పోలీసుశాఖ తీసుకున్న చర్యల ఫలితంగా దాదాపు రెండేళ్లుగా కేసులు తగ్గుతూ వస్తున్నాయని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జిల్లా స్థాయి వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డీసీపీలు కె.శ్రీనివాసరావు, పి.వెంకటరత్నం, కె.ఆనంద్ రెడ్డి, ఇతర రెవెన్యూ, జ్యుడీషియల్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సూచనల మేరకు పోలీసు శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలతో ప్రజలు, కళాశాల విద్యార్థుల్లో చైతన్యం వస్తోందన్నారు. వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, పోలీసు శాఖల సహకారంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టినట్లు చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి నిఘాతో పాటు పటిష్ట చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నగర పోలీసు అధికారులు మరింత సమర్థవంతంగా పోలీసింగ్ చేయడానికి చేపట్టాల్సిన విధానాలను వివరించారు. ఈ ఏడాది కాలంలో నగరంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైట్కమ్‌లపై ఆయా అధికారులతో విశ్లేషించిన ఆయన ఉత్తమ పోలీసింగ్ కోసం వచ్చే సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలను విశదీకరించారు. సమావేశంలో ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ బి.శ్రీనివాసరావు, డీటీసీ జి.సి.రాజారత్నం, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్, డీఈవో కె.చంద్రకళ, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



కదిరి: ప్రభుత్వం గుర్తించిన ప్రదేశాల్లో తప్ప మిగతాచోట్ల ఇసుక తరలింపును జగన్ సర్కార్ నిషేధించింది. వీటిని అడ్డుకునేందుకు ప్రత్యేకంగా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది. ఇదంతా ఒకవైపే. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్నచందంగా అధికార పార్టీ నాయకుల అండతో వాగును తోడేస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కొందరు ఇసుకాసురులు. కదిరి మండలం కొండమనాయునిపాళ్లెం వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. సెబ్ అధికారులు, పోలీసులు, నీటిపారుదలశాఖ అధికారులు అడపాదడపా అక్రమార్కులపై కేసులు పెడుతున్నా.. పూర్తిగా ఆపలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పదులసంఖ్యలో కూలీలను పెట్టుకుని పట్టపగలే వాగునుంచి ఇసుకను తోడేస్తూ పక్కన నిల్వ ఉంచుతున్నారు. రాత్రివేళల్లో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తూ కాసులు పిండుకుంటున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకుందామంటే ఇసుక అందని ద్రాక్షగా మారింది. అదే అధికార పార్టీ నాయకులకు చాలినంత ఇసుక దొరుకుతోంది. యథేచ్ఛగా తోడుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నా.. అడ్డుకునే నాథులే కనిపించడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. వాగు రూపు కోల్పోయేలా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని నీటిపారుదలశాఖ ఏఈ మహేశ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న వారిపై సెబ్ అధికారులతో పాటు కదిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వివరించారు.

# ఉపాధి అందనంత తీరాలకు..

బాపట్ల, :సహజసిద్ధంగా ఉన్న 74 కి.మీ. పొడవైన తీర ప్రాంతం జిల్లాకు గొప్ప సహజ వనరు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నా నిధుల కేటాయింపు ఊసే లేదు. జిల్లా అభివృద్ధిలో కీలకమైన పర్యాటక రంగానికి ప్రభుత్వం నుంచి తగిన చేయూత లేక గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. పర్యాటక శాఖ మంత్రి రోజా ఈ ప్రాంతంలో పర్యటించి కొత్త ప్రాజెక్టులు చేపడతామని ప్రకటించి 11 నెలలు కావొస్తున్నా, ఇప్పటి వరకు పనులు మొదలైంది లేదు. మౌలిక వసతుల కల్పనపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదు.పారిశ్రామికంగా జిల్లా ఎంతో వెనుకబడి ఉందనే చెప్పాలి. ఉపాధి కల్పనలో పర్యాటక రంగం కీలకపాత్ర పోషించడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. సూర్యలంకలో సహజ సిద్ధమైన బీచ్ తెలుగు రాష్ట్రాల్లో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. తెలంగాణా రాజధాని హైదరాబాద్ నుంచి వారాంతం, పర్వదినాల్లో వేల మంది పర్యాటకులు తరలివస్తున్నారు. బాపట్ల నియోజకవర్గంలో కొత్త ఓడరేవు, అడవిపల్లెపాలెం, చీరాల నియోజకవర్గంలో వాడరేవు, రామాపురం బీచ్‌లలో పర్యాటకుల సందడి పెరిగింది. ప్రైవేటు రిసార్టులు నూతన సంవత్సరం, పండగలు, వారాంతంలో కిటకిటలాడుతున్నాయి. పర్యాటకుల రద్దీకి తగినట్లుగా మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైంది. వారాంతంలో గదులు దొరక్క పర్యాటకులకు అవస్థలు తప్పడం లేదు. సూర్యలంక బీచ్ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో రిసార్టులు నిర్మిస్తే పర్యాటకుల నుంచి గొప్ప ఆదరణ లభించి పర్యాటక శాఖకు భారీగా ఆదాయం వచ్చేది. పర్యాటక శాఖకు ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. రూ.వంద కోట్లు కేటాయించి నిర్మించి ఉంటే రెండేళ్ల లోగానే పెట్టుబడి తిరిగి వచ్చేది. ప్రస్తుతం ఉన్న రిసార్ట్ ద్వారా ఆదాయం బాగా లభిస్తోంది. దిండి, లంకెవానిదిబ్బ ప్రాంతాల్లో అందమైన మడ అడవులు ఉన్నాయి. ఈ ప్రాంతంతో పాటు సూర్యలంక, పొగురు తీరాన్ని సందర్శించేలా ఆదర్శనగర్, దిండి, లంకెవానిదిబ్బ వద్ద పడవల్లో విహారం ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదనలు ఉన్నా కార్యరూపం దాల్చలేదు. మౌలిక వసతులు కల్పించి సామాన్య, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా కొత్త ప్రాజెక్టులు నిర్మించి ఉంటే పర్యాటకుల సంఖ్య, వచ్చే ఆదాయం రెట్టింపు అయ్యేది. స్థానికంగా వేల మందికి ఉపాధి లభించేది. పర్యాటక రంగం తీర ప్రాంత అభివృద్ధిలో కీలకపాత్ర పోషించేది. సూర్యలంక బీచ్ వద్ద 22 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మూడు, నాలుగు నక్షత్రాల హోటల్, రిసార్టులు నిర్మిస్తామని పర్యాటకశాఖ మంత్రులు హామీ ఇచ్చినా గత నాలుగున్నరేళ్లలో కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులు నిర్మిస్తామని గతేడాది ఫిబ్రవరిలో సూర్యలంకలో పర్యటించిన పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా ప్రకటించారు. మరో నెల గడిస్తే ఏడాది పూర్తవుతుంది. ఈ ఏడాది ఒక్క కొత్త ప్రాజెక్టు రాలేదు. శంకుస్థాపన,

# ఆకతాయిలు.. మత్తులో దాడులు



అనంత :అనంతలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. మద్యం మత్తులో రాత్రివేళ రోడ్లపై సంచరిస్తూ ప్రజా జీవనానికి ఇబ్బందులు కల్గిస్తున్నారు. శివారు, మారుమూల కాలనీల్లో వాహనాల్లో ఒంటరిగా వెళ్లే వారిపైనా దాడులకు పాల్పడుతున్నారు. రాత్రివేళ ఒంటరిగా సంచరించడానికి జనం భయపడుతున్నారు. ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. అనంతలో యువకులు మద్యం, గంజాయికి అలవాటు పడుతున్నారు. చిన్నవయసులోనే మత్తుకు బానిసలవుతు న్నారు. ప్రధానంగా రాత్రివేళ మద్యం, గంజాయి సేవించి కాలనీ వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ, దుర్భాషలాడుతూ స్థానికులకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. ఐదు నెలల క్రితం పాతూరు బోయవీధిలో అర్ధరాత్రి ఓ యువకుడు గంజాయి మత్తులో సంచరిస్తూ అటుగా వెళ్లేవారిని అసభ్య పదజాలంతో విసిగించాడు. అదే సమయంలో మద్యం తాగిన వ్యక్తి దారి తప్పి బోయవీధిలోకి వెళ్లాడు. అక్కడే సంచరిస్తున్న యువకుడు అటకాయించి గొడవకు దిగాడు. మత్తులో ఇరువురూ దూషించుకున్నారు. విచక్షణ కోల్పోయిన యువకుడు పగులగొట్టిన బీరు బాటిల్‌తో పొడిచి చంపేశాడు. మండల కేంద్రాల్లో సైతం మత్తులో ఆకతాయిలు వీరంగం చేస్తున్నారు. మద్యం బారిన పడిన కొందరు మైనర్లు దొంగచాటుగా కొనుగోలు చేస్తున్నారు. గ్రామ, కాలనీ శివారులో చేరి గుంపులుగా చేరి మద్యం తాగుతున్నారు. బహిరంగ ప్రదేశాలు, పొలాల్లో మద్యం సీసాలను పగులగొడుతున్నారు. మత్తులో రోడ్లపై ప్రయాణించే వారిపై గొడవలకు దిగి దాడులు చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఆత్మకూరు మండల కేంద్రానికి సమీపంలోని సింగనగుట్ట వద్ద మందుబాబులు కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సుపై రాళ్లు రువ్వారు. బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా, ఇద్దరికి గాయాలయ్యాయి. ఇలాంటి వికృత చేష్టల ధోరణి నెమ్మదిగా గ్రామాలకూ పాకుతోంది. కొందరు ఆకతాయిలు గుంపులుగా ఏర్పడి వీధుల్లో సంచరిస్తూ ఇళ్ల ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, కార్లపైన దాడి చేసి ధ్వంసం చేస్తున్నారు. వాహనాలనూ చోరీ చేస్తున్నారు. మూడు రోజుల క్రితం నగరంలోని ఆదర్శకాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఇంటి ముందు నిలిపి ఉంచిన స్కార్పియో వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. జీపు టైర్లను చోరీ చేయడానికి వచ్చి గుర్తించారనే కారణంతో దాడికి పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు.

# అంగన్‌వాడీలపై వివక్ష ఎందుకు?

## తెదేపా జిల్లా అధ్యక్షుడు కాలవ



అనంతపురం 'తమ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలు వేతనం పెంచాం.వైకాపా ప్రభుత్వం కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచింది. ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదు. అంగన్‌వాడీల పట్ల జగన్ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి దుర్మార్గ ప్రభుత్వానికి రాజకీయ సమాధి కట్టాల్సిన అవసరం ఉంది' అని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా అనంత కలెక్టరేట్ ముందు చేస్తున్న నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. వీరి నిరసనకు కాలవ మద్దతు తెలిపారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు కంటే రూ.వెయ్యి అదనంగా వేతనం పెంచుతామంటూ ఎన్నికలకు ముందు జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రూ.వెయ్యి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.4 వేలు ఉన్న వేతనాన్ని రెండు దఫాల్లో రూ.10,500 పెంచిందని గుర్తు చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల ప్రయోజనాలకు తగిన చొరవ, చర్య తీసుకుంటామని అన్నారు. వారి సమస్యలపై పార్టీలో చర్చించి మేలైన నిర్ణయం తీసుకుంటామని కాలవ శ్రీనివాసులు అన్నారు. నిరసనలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, ఐద్వా సావిత్రి, సీఐటీయూ నగర కార్యదర్శి ముర్తజావలి, అంగన్‌వాడీల సంఘం నాయకులు జమున, లక్ష్మీనరసమ్మ, నక్షత్ర, భారతి, అరుణ, రుక్మిణి, పాల్గొన్నారు. కలెక్టరేట్ నిరసన శిబిరం వద్దే అంగన్‌వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం.ఆంధ్ర కార్యక్రమానికి పేరడీగా.'ఆడుదాం.. అంగన్‌వాడీ అక్కాచెల్లెమ్మలు' అంటూ కబడ్డీ ఆడారు. కూతగా తమ సమస్యలనే ఎంచుకున్నారు. ఓ అరగంటపాటు ఈ నిరసన ప్రక్రియ సాగింది.

# సమయానికి రారు.. సేవలు అందించరు



గుంతకల్లు :గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదు. వంద పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ ఆసుపత్రికి గుంతకల్లు మండలం నుంచే కాక కర్నూలుజిల్లా చిప్పగిరి, మద్దికెర మండలాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తుంటారు. జ్వరం, చిన్న చిన్న వ్యాధులతో వస్తున్న రోగులను వైద్యులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. వైద్యుల తీరుపై రోగులు, వారి సహాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు పట్టణానికి చెందిన రంగన్న(50) ఈ నెల 24న గుండెలో నొప్పి రావడంతో నడుచుకుంటూ వెళ్లి ఏరియా ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్ లేరు. నర్సు మాత్రమే ఉండటంతో వైద్యం అందించారు. మరో డాక్టర్ వచ్చి వైద్యం అందించే లోపు అతడు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సకాలంలో వైద్యసేవలు అందక ప్రాణాలు పోతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేదు. మొత్తం రెండు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయి. ఫలితంగా రోగుల బంధువులు బయట కొనుగోలు చేసి తెస్తున్నారు. పాత ఆసుపత్రి భవనంలో మూడు వార్డులు ఉండగా కిటికీలకు డోర్లు సరిగా లేకపోవడంతో దోమలు బెడద విపరీతంగా ఉందని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు పట్టణంలోని రామిరెడ్డి కాలనీకి చెందిన షహనాబేగం ఈ నెల 23వ తేదీన పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది అనంతపురం వెళ్లాలని రెఫర్ చేశారు. ఆమెను అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవం జరిగింది. తల్లీబిడ్డను అంబులెన్స్ సిబ్బంది ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

# ఇకపై 8 వేల మందికి నిత్యాన్నదానం



కాణిపాకం:శ్రీ వరసిద్ధి వినాయకస్వామి భక్తులకు నిత్యం 2,500 మందికి అందిస్తున్న అన్నదానం సంఖ్య ఎనిమిది వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని, ఇందుకు దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారని ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి తెలిపారు. పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదానం చేసేందుకు అధునాతన వసతులు కల్పించి మరో రెండు నెలల్లో భక్తులకు అందుబాటులో తెస్తామన్నారు. ఆంగ్ల సంవత్సరాదిన భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయంలోనే ప్రముఖులు స్వామివారిని దర్శించుకోవాలన్నారు. లడ్డూ పోటు, 100 గదుల నిర్మాణం పనులు పూర్తయ్యాయని, జనవరిలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనుంజయ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 2017లో దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయంలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు రద్దు చేశామని పాలక మండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈవో ఎ.వెంకటేశు తెలిపారు. ఉచిత ప్రసాదం పంపిణీకి ఈ నెల 30న ఈవో కార్యాలయంలో ముందస్తు అనుమతులు తీసుకోవాలని వారు కోరారు.

# తిరుపతిలో నలుగురికి కొవిడ్

తిరుపతి :తిరుపతిలో నలుగురికి కొవిడ్ బయటపడింది. ర్యాపిడ్ పరీక్షల్లో గుర్తించిన నలుగురి స్వాబ్‌ను ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం స్విమ్స్‌కు పంపారు. ఇద్దరు రుయా కొవిడ్ వార్డులో చికిత్స పొందుతుండగా.. మరో ఇద్దరు ఇంటివద్దనే ఐసోలేషన్‌లో ఉన్నారు. రుయాలోని బాధితులకు అందుతున్న సేవలను డీఎంహెచ్‌వో యు.శ్రీహరి, రుయా సూపరింటెండెంట్ రవిప్రభు, అసిస్టెంట్ ఆర్ఎంవోలు హరికృష్ణ, రవికుమార్ గురువారం పరిశీలించారు. రుయా ఎంఎం వార్డులో చికిత్స పొందుతున్న వ్యక్తి (45)కి కొవిడ్ అనుమానిత లక్షణాలను గుర్తించి ర్యాపిడ్ కిట్లతో పరీక్షించగా.. పాజిటివ్ రావడంతో ఐడీహెచ్‌లోని కొవిడ్ వార్డుకు మార్చారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే అతను వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన దంపతులు కొన్నేళ్లుగా బెంగళూరులో ఉంటూ.. ఇటీవల తిరుమలలో లగేజీలు మోస్తూ జీవిస్తున్నారు. మహిళ (50)కు కొవిడ్ లక్షణాలు ఉండటంతో గురువారం రుయాకు వచ్చారు. ఈమెకు ర్యాపిడ్ పరీక్షలో పాజిటివ్ రావడంతో ఐడీహెచ్ వార్డుకు పంపారు. అనుమానిత లక్షణాలతో నగరానికి చెందిన ఇద్దరు దంపతులు రుయా ట్రయేజ్‌లో ర్యాపిడ్ పరీక్ష చేసుకోగా నిర్ధారణ అయ్యింది. ఇంట్లో ఐసోలేషన్‌లో ఉంటామని చెప్పి మందులు తీసుకుని వెళ్లారు. జిల్లాలోని బోధనాస్పత్రులు, ఏరియా ఆస్పత్రుల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం స్వాబ్ సేకరణ కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు డీఎంహెచ్‌వో యు.శ్రీహరి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిస్థితులను బట్టి పీహెచ్‌సీలు, ప్రైవేటు పరీక్ష కేంద్రాలకు పరీక్షలకు అనుమతులు ఇస్తామని చెప్పారు.

# ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు జట్టుని ప్రకటించిన బీసీసీఐ




హైదరాబాద్: స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తొలి 2 మ్యాచ్‌ల్లో ఆడబోయే జట్టుని బీసీసీఐ శుక్రవారం పొద్దుపోయాక ప్రకటించింది. 17 మంది ఆటగాళ్లతో ప్రకటించిన జట్టులో చీలమండ గాయం నుంచి ఇంకా కోలుకోని స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి చోటివ్వలేదు. సెలక్టర్లు అతడిని ఎంపిక చేయలేదు. విశ్రాంతి కోరుకోవడంతో బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్‌ను కూడా పరిగణనలోకి తీసుకోలేదు. కిషన్ అందుబాటులో లేకపోవడంతో అతడి స్థానంలో మూడవ ఛాయిస్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌ని జట్టులోకి తీసుకున్నారు. సెలక్టర్ల నుంచి ఈ యువ ఆటగాడికి తొలిసారి పిలుపు అందింది. గత ఏడాది ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ధ్రువ్ జురెల్ ఇప్పటి వరకు 15 మ్యాచ్‌లు ఆడి 46 సగటుతో 790 పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో అతడికి 1 సెంచరీ, 5 అర్ధసెంచరీలు ఉన్నాయి. మరోవైపు ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను సెలక్టర్లు పక్కనపెట్టారు. అయితే దక్షిణాఫ్రికాతో ఇటీవలే జరిగిన రెండో టెస్టు ఆడిన అవేష్ ఖాన్‌ను జట్టులోకి తీసుకున్నారు. మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణను సెలక్టర్లు ఎంపిక చేయలేదు.

గుజరాత్, కర్ణాటక మధ్య రంజీ మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ గాయపడడంతో రాబోయే సిరీన్‌లోనూ అతడు అందుబాటులోకి రావడం అనుమానమేనని రిపోర్టులు పేర్కొంటున్నాయి. ఎంఆర్ఐ స్కానింగ్ తర్వాత చివరి మూడు మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చేది రానిదీ అంచనా వేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. తొలి 2 మ్యాచ్‌లకు ఎంపిక చేసిన జట్టులో నలుగురు స్పిన్నర్లు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లకు చోటిచ్చింది.

పేస్ విభాగానికి వస్తే అవేష్ ఖాన్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, ముఖేష్ కుమార్‌లను ఎంపిక చేసింది. ఇక ఈ జట్టుకి రోహిత్ శర్మ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్‌గా సెలక్ట్ అయ్యాడు. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు టీమిండియా సిద్ధంగా ఉందని, మొదటి మ్యాచ్ జనవరి 25న హైదరాబాద్‌లో మొదలుకానుందని ప్రకటనలో బీసీసీఐ పేర్కొంది. ఫిబ్రవరి 2-6 మధ్య విశాఖపట్నం వేదికగా రెండవ టెస్ట్ మ్యాచ్ తెలిపింది.

**తుది జట్టు ఇదే..**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమాన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), అవేష్ ఖాన్.

# ఆధిక్యంలో హైదరాబాద్

**ఆధిక్యంలో హైదరాబాద్- మేఘాలయ తొలి ఇన్నింగ్స్ 111/10**

**- హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ 182/4**



షిల్లాంగ్ (మేఘాలయ) : రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తోంది. తొలి మ్యాచ్‌లో నాగాలాండ్‌పై ఇన్నింగ్స్ విజయం సాధించిన హైదరాబాద్.. రెండో మ్యాచ్‌లో మేఘాలయపై బోనస్ పాయింట్‌తో విజయం దక్కించుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. పాలకోడెటి సాయిరాం (4/33) నాలుగు వికెట్లతో విజృంభించగా.. చామ మిలింద్ (2/5), రవితేజ (2/26), తనరు త్యాగరాజన్ (2/23)లు రెండేసి వికెట్లు పడగొట్టగా మేఘాలయ 33.1 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. కిషన్ (51, 73 బంతుల్లో 8 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో మేఘాలయకు గౌరవప్రద మూడెంకల స్కోరు అందించాడు. రోహిత్ రాయుడు (54 బ్యాటింగ్, 123 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), చందన్ సహాని (52, 65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు బాదగా.. ప్రజ్ఞరు రెడ్డి (32 నాటౌట్), రాహుల్ సింగ్ (22) మెరవటంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 47 ఓవర్లలో 4 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఓపెనర్లు తన్మరు అగర్వాల్ (11), అభిరత్ రెడ్డి (1) విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ ప్రస్తుతం 71 పరుగుల ముందంజలో నిలిచింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి రోహిత్ రాయుడు, ప్రజ్ఞరు రెడ్డి అజేయంగా ఆడుతున్నారు.

# టిఓఏ కోశాధికారిపై సస్పెన్షన్ నిలిపివేత

**టిఓఏ కోశాధికారిపై సస్పెన్షన్ నిలిపివేత**

**అన్యాయంపై న్యాయమే గెలిచింది : మహేశ్వర్**



హైదరాబాద్ : ప్రజాస్వామ పద్ధతుల్లో ఎన్నికైన ఆఫీస్ బేరర్లపై వ్యక్తిగత, గ్రూప్ రాజకీయాలతో సస్పెన్షన్ విధించినా.. అవి చెల్లవని న్యాయస్థానాలు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే ఉన్నాయి. అయినా, ప్రత్యేకించి క్రీడా సంఘాల్లో ఇది నిత్యకృత్యంగా కొనసాగుతోంది. తెలంగాణ ఒలింపిక్ సంఘం (టిఓఏ) కోశాధికారి కె. మహేశ్వర్‌పై ఇటీవల విధించిన సస్పెన్షన్‌ను సిటీ సివిల్ కోర్టు నిలిపివేసింది. ఈ మేరకు స్టే ఆర్డర్ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఒలింపిక్ సంఘంలో అంతర్గత కుమ్ములాటలు, ఆర్థిక అవకతవకలపై మరోసారి చర్చకు వచ్చాయి. న్యాయస్థానం నిలుపుదల ఉత్తర్వులతోనైనా తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని మహేశ్వర్ కోరారు. 'ఎన్నికైన ఆఫీస్ బేరర్‌పై ఎటువంటి ఆధారాలు చూపకుండా నిరాధార ఆరోపణలు చేసి సస్పెన్షన్ విధించారు. రూల్స్ పాటించకుండా ఓ వ్యక్తి తీసుకున్న ఏకపక్ష నిర్ణయం ఇది. నాపై మోపిన నిరాధార ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి వెళ్లినా..అందుకు అనుమతించలేదు. దీనిపై న్యాయస్థానంలో పోరాడాను..్యాయంపై న్యాయమే గెలిచింది' అని మహేశ్వర్ అన్నారు.

# సెమీస్‌లో సాత్విక్-చిరాగ్

**- సెమీస్‌లో సాత్విక్-చిరాగ్- క్వార్టర్స్‌లో చైనా జోడీపై గెలుపు**

**- నిరాశపరిచిన అశ్విని, తనీశ జంట**

**- మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్**



2023లో రికార్డు స్థాయిలో ఆరు పతకాలు సాధించిన భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ 2024లోనూ ఆ జోరు కొనసాగిస్తున్నారు. పారిస్ ఒలింపిక్స్ అర్హతకు చివరి త్రైమాసికంలో తొలి సూపర్ సిరీస్ 1000 టోర్నీలో సాత్విక్, చిరాగ్ చెలరేగుతున్నారు. పురుషుల డబుల్స్ విభాగంలో సెమీఫైనల్స్‌కు చేరుకుని టైటిల్‌కు మరింత చేరువయ్యారు. మహిళల డబుల్స్‌లో అశ్విని, క్రాస్టో జంట పోరాటానికి క్వార్టర్‌ఫైనల్లోనే తెరపడింది.

భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్లు, పురుషుల డబుల్స్ వరల్డ్ నం.2 జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియా ఓపెన్‌లో సెమీఫైనల్లోకి చేరుకున్నారు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో వరుస గేముల్లో చైనా జోడీపై విజయం సాధించారు. 21-11, 21-8తో అలవోక విజయంతో మెన్స్ డబుల్స్ సెమీస్‌లో అడుగుపెట్టారు. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జంట పరాజయం పాలైంది.

పేస్‌తో కొట్టారు! : పురుషుల డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీకి ఎదురులేదు. గత ఏడాది అత్యుత్తమ ప్రదర్శనతో పాటు ర్యాంకింగ్స్‌లో తొలిసారి వరల్డ్ నం.1గా నిలిచారు. ఇప్పుడూ అదే జోరు కొనసాగిస్తున్నారు. మలేషియా ఓపెన్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తున్నారు. రెండో సీడ్ సాత్విక్, చిరాగ్‌లు 35 నిమిషాల్లోనే వరుస గేముల్లో గెలుపొంది సెమీస్‌కు చేరారు. చైనా షట్లర్లు హీ జింటింగ్, రెన్ జియాంగ్‌లు మనోళ్లకు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయారు. 21-11, 21-8తో అలవోక విజయం సాధించారు. ర్యాలీలకు పేస్ జోడించిన సాత్విక్, చిరాగ్‌లు ప్రత్యర్థులను చిత్తు చేశారు. భారత జోడీ దూకుడు, వేగం ముందు చైనా షట్లర్లు నిలువలేకపోయారు. తొలి గేమ్‌లో 11-3తో విరామ సమయానికి ముందంజ వేసిన సాత్విక్, చిరాగ్‌లు.. ద్వితీయార్థంలోనూ దుమ్మురేపారు. చైనా జోడీ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. వరుసగా ఏడు పాయింట్లు సాధించిన మనోళ్లు.. చెమటపట్టకుండా గేమ్ గెలిచారు. రెండో గేమ్‌లోనూ సీన్ పునరావృతం అయ్యింది. 11-4తో విరామ సమయానికి తిరుగులేని ఆధిక్యం సాధించిన భారత జోడీ.. ఆ తర్వాత జోరు కొనసాగించారు. దీంతో 21-8తోనే రెండో గేమ్‌ను గెల్చుకున్నారు. వరుస గేముల్లో విజయాలతో సెమీస్‌లో అడుగుపెట్టారు. ఇక నేడు సెమీఫైనల్లో సాత్విక్, చిరాగ్‌లకు మరో సవాల్ ఎదురు కానుంది. వరల్డ్ నం.3 జోడీ, దక్షిణ కొరియా షట్లర్లు కాంగ్, సియో జోడీతో మనోళ్లు తలపడనున్నారు. గతంలో కొరియా జోడీతో నాలుగు సార్లు తలపడగా.. మూడింట మనోళ్లు విజయం సాధించారు.

మహిళల డబుల్స్‌లో అంచనాలు రేపిన అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టోలు నిరాశపరిచారు. ఆరంభ రౌండ్లలో స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన ఈ జోడీ.. కీలక క్వార్టర్‌ఫైనల్లో అంచనాలను అందుకోలేదు. జపాన్ షట్లర్లు రిన్, కిరుల చేతిలో వరుస గేముల్లో పరాజయం పాలయ్యారు. 39 నిమిషాల్లోనే ముగిసిన మ్యాచ్‌లో అశ్విని, క్రాస్టో జంట 15-21, 13-21తో ఓటమి చెందారు. తొలి గేమ్‌లో అశ్విని, క్రాస్టో కనీస పోటీ ఇవ్వలేదు. ఏ దశలోనూ జపాన్ అమ్మాయిలకు సమవుజ్జీగా నిలువలేదు. విరామ సమయానికి 7-11తో వెనుకంజలో నిలిచిన అశ్విని, క్రాస్టోలు ఆ తర్వాత పుంజుకోలేదు. 15-21తో తొలి గేమ్‌ను చేజార్చుకున్నారు. రెండో గేమ్‌లో భారత అమ్మాయిలు మెరిసినా.. కీలక సమయంలో చేతులెత్తేశారు. 4-4 నుంచి ముందంజ వేసిన అశ్విని, క్రాస్టోలు 9-9 తర్వాత ఆధిక్యం కోల్పోయారు. విరామ సమయానికి 11-9తో విలువైన ఆధిక్యం అప్పగించారు. ద్వితీయార్థంలో భారత అమ్మాయిలు పుంజుకునే ప్రయత్నాలు ఫలించలేదు. 13-21తోనే రెండో గేమ్‌ను వదిలేసిన అశ్విని, క్రాస్టోలు సెమీఫైనల్ బెర్త్‌ను సైతం చేజార్చుకున్నారు. మహిళల సింగిల్స్, పురుషుల సింగిల్స్ విభాగాల్లో భారత షట్లర్లు అందరూ ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే. తాజాగా మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టోలు సైతం పరాజయం పాలవగా.. మలేషియా ఓపెన్‌లో టైటిల్ రేసులో నిలిచిన ఏకైక భారత జోడీగా సాత్విక్, చిరాగ్‌లు నిలిచారు.

# క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ

**- మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్**



భారత అగ్రశ్రేణి డబుల్స్ జోడీ సాత్విక్, చిరాగ్ జోరు కొనసాగుతోంది. సూపర్ సిరీస్ 1000 టోర్నీలో సాత్విక్, చిరాగ్‌లు అదరగొట్టారు. అలవోక విజయంతో మెన్స్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి చేరుకున్నారు. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జోడీ సంచలనం చేసింది. మెగా ఈవెంట్‌లో వరుసగా రెండో విజయంతో క్వార్టర్స్‌కు చేరుకుంది. కిదాంబి శ్రీకాంత్ పరాజయంతో మలేషియా ఓపెన్ సింగిల్స్ విభాగంలో టీమ్ ఇండియా పోరాటానికి తెరపడింది.

కౌలాలంపూర్ (మలేషియా)

2024 పారిస్ ఒలింపిక్స్ అర్హత తుది అంకంలోనూ భారత బ్యాడ్మింటన్ స్టార్ షట్లర్లు ఫామ్‌లోకి రావటం లేదు. పురుషుల, సింగిల్స్ విభాగాల్లో టీమ్ ఇండియా షట్లర్లు క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకోలేకపోయారు. ఇదే సమయంలో డబుల్స్ స్టార్స్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. పురుషుల డబుల్స్‌లో మాజీ వరల్డ్ నం.1 సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ అలవోకగా ప్రీ క్వార్టర్స్‌లో విజయం సాధించగా.. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జంట సైతం క్వార్టర్‌ఫైనల్లో కాలుమోపింది. మెన్స్ సింగిల్స్ తొలి రౌండ్లో మెరుపు విజయంతో ఆశలు రేపిన తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ ప్రీ క్వార్టర్స్‌లో నిరాశపరిచాడు. పారిస్ ఒలింపిక్స్ అర్హత ప్రక్రియలో తుది త్రైమాసికం ఆరంభం కావటంతో.. ఒలింపిక్ బెర్త్‌లో భారత షట్లర్లలో అలజడి మొదలైంది.

ఎదురులేదు :

పురుషుల డబుల్స్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ.. మరో సూపర్ సిరీస్ 1000లో సత్తా చాటుతున్నారు. ఫ్రాన్స్ జంట లుకాస్, రోనన్‌లపై వరుస గేముల్లో గెలుపొందిన సాత్విక్, చిరాగ్‌లు 39 నిమిషాల్లోనే లాంఛనం ముగించారు. 21-11, 21-18తో ఎదురులేని విజయం నమోదు చేశారు. తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లకు ప్రత్యర్థుల నుంచి పోటీ లేదు. ఏకపక్షంగా పాయింట్లు సొంతం చేసుకున్నారు. 11-2తో విరామ సమయానికి తిరుగులేని ఆధిక్యం సాధించిన మనోళ్లు.. ద్వితీయార్థంలోనూ దుమ్మురేపారు. వరుసగా తొమ్మిది పాయింట్లు సాధించి ఔరా అనిపించారు. 21-11తో తొలి గేమ్‌ను అలవోకగా కైవసం చేసుకున్నారు. రెండో గేమ్‌లో ఫ్రాన్స్ జోడీ ప్రతిఘటించింది. విరామ సమయానికి రెండో సీడ్ సాత్విక్, చిరాగ్‌లకు ఝలక్ ఇచ్చింది. 11-6తో లుకాస్, రోనన్‌లు ముందంజ వేశారు. ద్వితీయార్థంలో వరుసగా ఐదు పాయింట్లతో పుంజుకున్న సాత్విక్, చిరాగ్‌లు 16-16 వద్ద స్కోరు సమం చేశారు. ఒత్తిడిలో మెరుపు స్మాష్‌లు సంధించి.. రెండో గేమ్‌ను 21-18తో గెల్చుకుని క్వార్టర్‌ఫైనల్లోకి చేరుకున్నారు. నేడు జరిగే క్వార్టర్‌ఫైనల్ సమరంలో చైనా జోడీ హీ జి టింగ్, రెన్ జియాంగ్ యులు సాత్విక్, చిరాగ్‌లకు సవాల్ విసరనున్నారు.

మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టోలు క్వార్టర్స్‌కు చేరుకున్నారు. 21-19, 13-21, 21-15తో మూడు గేముల మ్యాచ్‌లో ఏడో సీడ్ జపాన్ జంటకు షాక్ ఇచ్చారు. మయూ, నగహర జోడీ ఫేవరేట్‌గా బరిలోకి దిగినా.. అశ్విని, క్రాస్టోలు ఖతర్నాక్ గేమ్ ఆడారు. 62 నిమిషాల పాటు సాగిన ప్రీ క్వార్టర్స్ పోరులో 21-19తో తొలి గేమ్‌ను గెల్చుకుని పైచేయి సాధించారు. 11-9తో విరామ సమయానికి ముందంజలో నిలిచిన భారత అమ్మాయిలు.. ద్వితీయార్థంలోనూ ఆధిక్యం నిలుపుకున్నారు. 16-16తో జపాన్ షట్లర్లు సమవుజ్జీగా నిలిచినా.. ఆఖర్లో వరుస పాయింట్లు సాధించారు. తొలి గేమ్ సొంతం చేసుకున్నారు.

జపాన్ అమ్మాయిలు దూకుడు పెంచిన రెండో గేమ్‌లో అశ్విని, క్రాస్టోలు వెనుకంజ వేశారు. కనీస పోటీ ఇవ్వలేకపోయారు. 13-21తో రెండో గేమ్ కోల్పోయారు. దీంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో గేమ్‌కు వెళ్లింది. డిసైడర్‌లో అశ్విని, క్రాస్టో అదరగొట్టారు. 9-9 నుంచి వరుసగా ఐదు పాయింట్లు సాధించి ఆధిక్యంలోకి వెళ్లారు. జపాన్ అమ్మాయిలు ద్వితీయార్థంలో కోలుకోలేకపోయారు. 21-15తో మూడో గేమ్‌తో పాటు సూపర్ సిరీస్ 1000 టోర్నీలో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నారు. నేడు క్వార్టర్‌ఫైనల్లో కొరియా జోడీ రిన్, కిరులతో అశ్విని, క్రాస్టోలు పోటీపడనున్నారు. ఇదిలా ఉండగా, పురుషుల సింగిల్స్‌లో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ ఓటమి చెందాడు. తొలి రౌండ్లో మెరుపు విజయం సాధించినా.. హాంగ్‌కాంగ్ షట్లర్ లాంగ్ ఆంగస్ చేతిలో వరుస గేముల్లో నిరాశపరిచాడు. 13-21, 17-21తో పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. హెచ్.ఎస్ ప్రణరు, లక్ష్యసేన్ సైతం ఓటమి పాలవగా.. సింగిల్స్ విభాగంలో భారత పోరాటానికి తెరపడింది.

# తొలి టీ20లో కివీస్‌దే గెలుపు

**తొలి టీ20లో కివీస్‌దే గెలుపు- ఛేదనలో పాకిస్థాన్ చతికిల**




ఆక్లాండ్ (న్యూజిలాండ్) : 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముంగిట అగ్ర జట్లు తలపడుతున్న సిరీస్ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ సహజశైలిలో రెచ్చిపోగా.. పాకిస్థాన్ ఛేదనలో చతకిల పడింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య న్యూజిలాండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 226 పరుగుల భారీ స్కోరు సాధించింది. డార్లీ మిచెల్ (61, 27 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), కేన్ విలియమ్సన్ (57, 42 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధ సెంచరీలతో దంచికొట్టారు. విలియమ్సన్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టగా.. డార్లీ మిచెల్ ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. నాలుగు ఫోర్లు, సిక్సర్లతో విశ్వరూపం చూపించాడు. ఓపెనర్ ఫిన్ అలెన్ (34), మార్క్ చాప్‌మన్ (26), గ్లెన్ ఫిలిప్స్ (19)లు రాణించారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది (3/46), అబ్బాస్ అఫ్రిది (3/34) మూడేసి వికెట్లు పడగొట్టారు. 227 పరుగుల భారీ ఛేదనలో పాకిస్థాన్ చతికిల పడింది. 18 ఓవర్లలోనే 10 వికెట్లు చేజార్చుకుని కుప్పకూలింది. కివీస్ పేసర్ టిమ్ సౌథీ (4/25) నాలుగు వికెట్లు పడగొట్టగా.. బెన్ సీయర్స్ (2/42), ఆడం మిల్నె (2/50)లు రెండేసి వికెట్లు తీసుకున్నారు. బాబర్ ఆజమ్ (57, 35 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో మెరిసినా పాక్ ఛేదనలో లక్ష్యం దిశగా సాగలేదు. ఆయుబ్ (27), రిజ్వాన్ (25), ఇఫ్తీకార్ (24)లు నిరాశపరిచారు. దీంతో తొలి టీ20లో న్యూజిలాండ్ 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. న్యూజిలాండ్ బ్యాటర్ డార్లీ మిచెల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

# తిలక్ లేకున్నా రెండ్రోజుల్లోనే మ్యాచ్ ఖతం

రంజీ ట్రోఫీ-2024లో హైదరాబాద్ క్రికెట్ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మేఘాలయను ఏకంగా ఇన్నింగ్స్ 81 పరుగుల తేడాతో చిత్తు చేసింది. రెండురోజుల్లోనే మ్యాచ్ ముగించి సత్తా చాటింది. రంజీ ట్రోఫీ 'ప్లేట్' గ్రూప్‌లో భాగంగా మేఘాలయాతో శుక్రవారం మొదలైన మ్యాచ్‌లో.. టాస్ గెలిచిన హైదరాబాద్ తొలుత బౌలింగ్ చేసింది. మేఘాలయను తొలి ఇన్నింగ్స్‌లో 33.1 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌట్ చేసింది. మేఘాలయ బ్యాటర్లలో కెప్టెన్ కిషన్ లింగ్డో (51) మినహా అంతా విఫలమయ్యారు. ఇక హైదరాబాద్ బౌలర్లలో పాలకోడేటి సాకేత్ సాయిరామ్ (4/33) నాలుగు వికెట్లు పడగొట్టగా... సీవీ మిలింద్, తనయ్ త్యాగరాజన్, రవితేజ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ ఆట ముగిసే సమయానికి 47 ఓవర్లలో 4 వికెట్లకు 182 పరుగులు సాధించింది. ఫలితంగా 71 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ క్రమంలో 182/4 ఓవర్‌నైట్ స్కోరుతో శనివారం ఆట మొదలుపెట్టిన హైదరాబాద్ ఏడు వికెట్ల నష్టానికి 346 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. రోహిత్ రాయుడు 124 పరుగులతో అజేయంగా నిలవగా.. చందన్ సహానీ అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. సీవీ మిలింద్ 38 బంతుల్లోనే 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సత్తా చాటాడు.

# ఇక మేఘాలయతో పోరు

**భారీ విజయంపై హైదరాబాద్ గురి**



షిల్లాంగ్ (మేఘాలయ): రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌కు పడిపోయిన హైదరాబాద్.. ఎలైట్ డివిజన్‌లో అడుగుపెట్టేందుకు అన్ని అస్త్రాలు ప్రయోగిస్తుంది. రంజీ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో నాగాలాండ్‌ను చిత్తు చేసిన హైదరాబాద్ నేడు మేఘాలయను ఢకొట్టెనుంది. రెండో రౌండ్ మ్యాచ్‌లో బలమైన హైదరాబాద్‌కు మేఘాలయ ఏ మేరకు పోటీ ఇవ్వగలదో చూడాలి. హైదరాబాద్ బ్యాటర్ రాహుల్ సింగ్ డబుల్ సెంచరీతో సెలక్టర్ల దృష్టిలో పడ్డాడు. కెప్టెన్ తిలక్ వర్మ జాతీయ జట్టు బాధ్యతల్లో ఉండగా.. రాహుల్ సింగ్ సారథ్యం అందుకోనున్నాడు. టాప్ ఆర్డర్‌లో తన్మరు అగర్వాల్ సైతం ఫామ్‌లో ఉండటంతో హైదరాబాద్ మరో భారీ విజయంపై కన్నేసింది. మేఘాలయపై సైతం బోనస్ పాయింట్‌తో నెగ్గాలనే పట్టుదలతో హైదరాబాద్ కనిపిస్తోంది. హైదరాబాద్, మేఘాలయ రంజీ పోరు ఉదయం 8.30 గంటలకు ఆరంభం.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**